



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 4 సంచిక: 172, పేజీలు - 08

శనివారం, నవంబర్ 2, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం

**- రహదారులపై వరదతో ట్రాఫిక్ తిప్పలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరాన్ని మరోసారి వరుణుడు పలకరించాడు. శుక్రవారం (నవంబర్ 1న) సాయంత్రం పూట నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అప్పటివరకు సాధారణంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మేఘావృతమైన జోరు వర్షం కురిసింది. అమీర్‌పేట, ఎస్సార్‌నగర్, ఎర్రగడ్డ, బోరబండ, మూసాపేట, కూకట్ పల్లి, మియాపూర్, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, కొండాపూర్, కొత్తగూడ లాంటి ప్రాంతాల్లో వర్షం దంచికొట్టింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్టలోను భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసి వర్షంతో వాతావరణం చల్లగా మారిపోయింది. దంచికొట్టిన వర్షంతో పలు చోట్ల రోడ్ల మీదికి నీళ్లు చేరి ట్రాఫిక్‌కు అంతరాయం

2లో..

# బీఆర్ఎస్ తదుపరి సుప్రీం కేటీఆరేనా.?



**- మరి హరీశ్ రావు పాత్ర ఏంటి.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సమీప భవిష్యత్తులో తాను కార్యకర్తల కోరిక మేరకు తెలంగాణలో పాదయాత్ర చేపడతానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించడం ఇప్పుడు ఆ పార్టీలో సంచలనంగా మారింది. ఒంటరిగా ఈ యాత్ర చేస్తారా అలా చేస్తే పార్టీ సుప్రీం తనేనా కేటీఆర్ పాదయాత్ర చేస్తే పార్టీలో ఏం జరగనుంది. కేసీఆర్ కూడా ఇదే కోరుకుంటున్నారా ఈ విశ్లేషణలో చూద్దాం.

### రాజకీయ మౌనం పాటిస్తున్న కేసీఆర్

పార్టీ పెట్టిన నాటి నుండి గులాబీ పార్టీలో సుప్రీం కేసీఆర్ మాత్రమే. అయితే నిన్న ఎక్స్ వేదికగా ప్రజలతో ముఖాముఖి గా మాట్లాడిన కేటీఆర్ తాను పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయమా లేక కేటీఆర్ స్వంత నిర్ణయమా అన్న చర్చ సాగుతోంది. డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో పార్టీ ఓటమి తర్వాత కేసీఆర్ రాజకీయంగా అంతగా చురుకుగా లేకపోవడం, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఒక్క రోజే హాజరు కావడం , రైతు సమస్యలపై ఓ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనడం మినహా ప్రస్తుతం ఆయన రాజకీయ మౌనం వహిస్తున్నారు.

ఈ తరుణంలో పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీలో సీనియర్ నేత హరీశ్ రావులే అన్నీ తామై పార్టీ కార్యక్రమాలు చక్కబెడుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల విమర్శలకు వారే దీటుగా స్పందిస్తున్నారు. కేసీఆర్ మౌనంగా ఏం కూర్చోలేదని, రానున్న రోజుల్లో చురుకైన పాత్ర పోషించేందుకు రాజకీయ వ్యూహ రచనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే తాను ఎలా తిరిగి ప్రజల్లోకి వస్తారు. ఏ అంశాలపై ఆయన స్పందిచనున్నారు అన్న చర్చ సాగుతున్న తరుణంలో కేటీఆర్ చేసిన పాదయాత్ర వ్యాఖ్యలపై ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### కేటీఆర్ ఓకే.. మరి హరీశ్ రావు సంగతేంటి.?

పార్టీలో ఇప్పటికే కేసీఆర్ వారసుడిగా కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే గతంలో సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ పాత్ర ఎక్కువ ఉండేది. అధికారం కోల్పోయాక కేసీఆర్ మౌనంగాను, కేటీఆర్ చురుకుగాను వ్యవరిస్తున్న సమయంలో కేసీఆర్ ఇక రాజకీయాల నుండి విశ్రమించి పూర్తి బాధ్యతలు కేటీఆర్ కు అప్పగించునున్నారా.?. అందుకు పాదయాత్ర ద్వారా వేదిక సిద్ధం చేస్తున్నారా.? అన్నప్రశ్నలు రాజకీయవర్గాల్లో తలెత్తుతున్నాయి. ఇంతకు ముందు పార్టీలో కేసీఆర్ తర్వాత కేటీఆర్, హరీశ్ రావ్, కవితలదే పూర్తి హవా నడిచేది.

2లో..

## ఈసారి గోరంగా బయటపడ్డారు

**- కాంగ్రెస్ గ్యారెంటీలపై ప్రధాని మోదీ ఘాటు వ్యాఖ్యలు**

**- రాజకీయ వర్గాలను ఆలోచనలో పడేసిన విమర్శలు**

**- మహారాష్ట్ర ఎన్నికల ముందు చెక్ పెట్టిన మోదీ**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** తనవైన విమర్శలతో ఎన్నికల ముందు ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టే ప్రధాని నరేంద్ర మోదీ మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్లను ఆలోచనలో పడేసేలా వ్యాఖ్యలు చేశారు. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీని

2లో..

## చీనాబ్ బ్రిడ్జిపై కన్నేసిన పాక్

**- చైనా ఆదేశాలతో వివరాల సేకరణ**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్ పక్కనే ఉంటూ మన దేశంపై నిఘా వేసేందుకు నిత్యం పాకిస్తాన్, చైనా కాచుకు కూర్చుంటాయి. తాజాగా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ వంతెన గురించి పాకిస్తాన్ కన్నేసినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే ఈ చీనాబ్ వంతెన గురించి సమాచారాన్ని సేకరించాలని పాకిస్తాన్‌కు చైనా ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. కానీ ఈ చీనాబ్ వంతెన గురించి చైనా ఎందుకు సమాచారాన్ని సేకరిస్తుంది అనే విషయంపై మాత్రం ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదు. జమ్మూ కాశ్మీర్‌లోని రియాసీ, రాంబన్ ల్లాల మధ్య చీనాబ్ నదిపై నిర్మిస్తున్న ఈ చీనాబ్ వంతెనకు సంబంధించిన వివరాలు సేకరించాలని పాకిస్తాన్‌ను చైనా కోరింది. దీంతో

2లో..

## మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం

**- తప్పు చేసిన వారిని వదిలిపెట్టనన్న సీఎం చంద్రబాబు**





అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తామని మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో దీపం 2.0లో భాగంగా ఆయన శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడారు. మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీ లేని పోరాటం చేశారని వైసీపీ నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. 'నేను బాధ్యత గల ప్రజాప్రతినిధిని. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను. రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనసుల్లో అభిమానం ఉండాలి. గత ఐదేళ్లలో సీఎం వస్తే పరదాలు కనిపించేవి. నేడు ఆ పరిస్థితి లేదు. వైసీపీ హయాంలో సభలకు ప్రజలను బలవంతంగా తరలించారు. చెడుపై మంచి గెలిచిందనే దీపావళి చేసుకుంటున్నాం. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను. కట్టెల పొయ్యితో

2లో..

## మద్యం విక్రయాల్లో సత్తా చాటిన తెలంగాణ

**- దేశంలో మనమే టాప్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మద్యం విక్రమాల్లో తెలంగాణ మరోసారి సత్తా చాటింది. తెలంగాణలో తాగటం ఓ వ్యసనం కాదు అలవాటు పడిన సంప్రదాయం అంటూ దసరా సినిమాలో హీరో చెప్పిన డైలాగ్ అక్షరాలా నిజమని నిరూపిస్తున్నారు తెలంగావాసులు. ఇటీవలే దసరా పండుగకు మంచినీళ్లలా మద్యం తాగిన మందుబాబులు రికార్డు సృష్టించారు. కాగా ఇప్పుడు ఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ సంస్థ నిర్వహించిన సర్వేలో కూడా తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. అయితే మరో

2లో..

## యుద్ధం కావాలంటే యుద్ధమే ఇస్తాం

**- షర్మిలకు రక్షణ కల్పిస్తామన్న పవన్ కల్యాణ్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం (దీపం 2.0) కేవలం వంటింట్లో వెలుగు కోసం మాత్రమే కాదని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏలూరు జిల్లా జగన్నాథపురం గ్రామంలో 'దీపం 2.0' పథకాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. తమది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని అన్నారు. ప్రజలు తమపై భరోసాతో ఉన్నారని కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి వచ్చేలా

2లో..

## ఏపీలో త్వరలోనే రెడ్ బుక్ మూడో చాప్టర్

**- అమెరికా పర్యటనలో మంత్రి లోకేష్ వ్యాఖ్యలు**

**- చట్టాన్ని ఉల్లంఘించినవారికి సినిమా తప్పదు**

2లో..



## త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి

**- డిసెంబర్‌లోపు ఎప్పుడైనా ప్రకటన రావొచ్చు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రానున్నాడని అది కూడా డిసెంబర్‌లోపే వస్తాడంటూ బీజేపీ శాసన సభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు. ఏడు నెలల నుంచి తెలంగాణ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదంటూ మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కేరళ వెళ్లినా కూడా రేవంత్ రెడ్డికి ప్రియాంక గాంధీ సైతం అపాయింట్మెంట్ ఇవ్వలేదని దూరం నుంచి చూసి వచ్చారని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఏకపక్ష ధోరణిని కాంగ్రెస్ సీనియర్ మంత్రులు ఒప్పుకోవడం లేదని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. తాను రీసెర్చ్ చేస్తేనే మాట్లాడుతానని ఊరికే మాట్లాడనంటూ చెప్పుకొచ్చారు. అయితే 2025 సంవత్సరంలో జూన్ నుంచి డిసెంబర్‌లోపు తెలంగాణలో కొత్త ముఖ్యమంత్రి వస్తాడని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పుకొచ్చారు. అయితే మూసీ ప్రాజెక్టు వ్యయంను మూడు రెట్లు పెంచిన తరువాత అందులో రేవంత్ రెడ్డి అవినీతి ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించిందని అందుకోసమే ప్రక్షాళన చేపట్టారని మహేశ్వర్ రెడ్డి కీలక ఆరోపణలు చేశారు. అందుకే కాంగ్రెస్ రేవంత్‌ను దూరం పెడుతోందని ఆరోపణలు గుప్పించారు. సీఎం ఏకపక్ష ధోరణిని వ్యతిరేకిస్తూ ఢిల్లీకి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని ఆరోపించారు. సీఎం భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు భావిస్తున్నారని దీన్ని అధిష్టానం కూడా నమ్ముతోందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ ఎజెండాకు

2లో..

## తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే

**- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు రేవంత్ రెడ్డి సర్కార్ సర్వం సిద్ధం చేస్తోంది. అయితే నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ సర్వే కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేస్తుండగా తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుల గణన సర్వే నుంచి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు శుక్రవారం (నవంబర్ 1న) రోజున ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రారంభించనున్న కుల గణన సర్వే నేపథ్యంలో 36,549 మంది ఎస్జీటీలు, 3,414 మంది ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్లు పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. వీళ్లతో పాటుగా.. 6,256 మంది ఎంఆర్సీలు, 2 వేల మంది మినిస్టీరియల్ సిబ్బంది కూడా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొననున్నారు. అయితే.. ఇప్పుడు మాత్రం కుల గణన నుంచి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఇదిలా ఉంటే ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుల గణన సర్వేపై రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ప్రజలకు లేఖ రాశారు. 10 నవంబర్ 2023 రోజు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 4 ఫిబ్రవరి 2024 రోజున జరిగిన

2లో..

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వర్షం

కలిగింది. ఇదిలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో నవంబర్ 1వ తేదీ వరకు తెలుగు రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించిన విషయం తెలిసిందే. కాగా ఇప్పుడు మరో కీలక హెచ్చరిక చేసింది ఐఎండీ. తెలంగాణలో మరో రెండు, మూడు రోజులు వానలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.నైరుతి బంగాళాఖాతం, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరంలో ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తు నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ నెల 4 వరకు తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడుతుందని పేర్కొంది. ఇదిలా ఉంటే తెలంగాణలో శుక్రవారం (నవంబర్ 1న) పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, మంచిర్యాల, జయశంకర్ భూపాపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, మహమూబాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్క వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఐఎండీ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# బీఆర్ఎస్ తదుపరి సుప్రీం కేటీఆరేనా.?

అయితే రెండో దఫా అధికారంలోకి వచ్చాక హరీశ్ రావుకు ఏడాది పాటు మంత్రి పదవి ఇవ్వకుండా పక్కన పెట్టడం, అదే తరుణంలో కేటీఆర్ కు మంత్రి పదవి ఇవ్వకున్నా పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ గా బాధ్యతలు అప్పజెప్పడం ద్వారా కేటీఆర్ తదుపరి రాజకీయ వారసుడు అన్న స్పష్టత ఇచ్చారు కేసీఆర్. ఆ తర్వాత హరీశ్ రావుతో పాటు కేటీఆర్ కు ఒకే సారి మంత్రులుగా అవకాశం ఇచ్చారు.అయితే అప్పటి నుండి పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ గా కేటీఆర్ పని చేస్తూ పార్టీలో కేసీఆర్ తర్వాత నెంబర్ టూ పొజిషన్ తనదే అని చెప్పకనే చెప్పారు. మరో వైపు హరీశ్ రావు సైతం మంత్రిగాను, పార్టీ సీనియర్ గా ప్రజల్లోను అటు పార్టీ కార్యకర్తలు, నేతలతో చురుకుగా పని చేస్తూ తన ఇమేజ్ ను కాపాడుకుంటూనే వచ్చారు. పార్టీలో ఇంకా తాను ట్రబుల్ షూటర్ గానే పని చేస్తూ కేసీఆర్ ఇచ్చిన టాస్క్ ఏదైనా చక్కబట్టె పనిలో ఉన్నారు. ఇక కవిత విషయానికి వస్తే లిక్కర్ కేసులో తన పేరు వచ్చినప్పటి నుండి కొంత బ్యాక్ స్టెప్ వేస్తున్నారు. లిక్కర్ కేసులో జైలు నుండి విడుదల అయిన తర్వాత జరిగిన ర్యాలీ, ఆ ర్యాలీలో తన కమ్ బ్యాక్ మరింత గట్టిగానే ఉంటుందని ప్రకటించారు. అయినా కొద్ది రోజులుగా కేసీఆర్ తోపాటే కవిత కూడా రాజకీయ మౌనం పాటిస్తున్నారు .

### తదుపరి గులాబీ పార్టీ ఎన్నికల రథసారధి, కేటీఆరేనా.?

సహజంగా పాదయాత్రలు ఎన్కకలకు ఏడాది ఉండగా ఆయా పార్టీ అధినేతలు చేయడం రివాజు. తెలుగు రాష్ట్రాల్లో ఇలా వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, వై.ఎస్ జగన్ ఇలా పాదయాత్రలు చేసి అధికారంలోకి వచ్చిన వారే. అయితే వచ్చే సార్వత్రిక ఎన్నికల బాధ్యతలు కేసీఆర్ కేటీఆర్ కు అప్పగిస్తారా అన్న చర్చ కేటీఆర్ వ్యాఖ్యల తర్వాత పార్టీలో నడుస్తోంది. అదే జరిగితే పార్టీ అధ్యక్షుడిగా కేసీఆర్ ఏం చేయనున్నారు అన్నిద ఓ ప్రశ్న. తదుపరి సీనియర్ గా పార్టీలో అన్ని సమయాల్లో ఉన్న హరీశ్ రావు కు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారు అన్న చర్చ సాగుతోంది. గత ఎన్నికల్లోనే హరీశ్ రావు సరిగా పార్టీ వినియోగించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. అర్బన్ ప్రాంతాల్లో కేటీఆర్ ను, రూరల్ ప్రాంతాల్లో హరీశ్ రావును తిప్పి ఉంటే గత ఎన్నికల్లో ఇలాంటి ఫలితాలు వచ్చి ఉండేవి కాదన్న విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో హరీశ్ రావు పాత్ర రానున్న రోజుల్లో ఎలా ఉండనుందన్న చర్చ సాగుతోంది. కేటీఆర్ ఒక్కరే పాదయాత్ర చేస్తారా లేక హరీశ్ రావు కూడా పాదయాత్రలో పాల్గొంటారా ఇద్దరూ కలిసి చేస్తారా లేక వేర్వేరుగా చేస్తారా అన్న సందేహాలు పార్టీ నేతల్లో ఉన్నాయి.ఇదే తరుణంలో పార్టీలో కీలకంగా ఉన్న కవిత ఏం చేయనున్నారు. పార్టీలో ఏం బాధ్యతలు అప్పగిస్తారు. లిక్కర్ కేసు నేపథ్యంలో ఆమె రాజకీయ అడుగులు ఎలా ఉండనున్నాయి. అయితే కేటీఆర్ పాదయాత్ర అనేది పార్టీని బలోపేతం చేస్తుందా లేక వర్గాలుగా మార్చి బలహీనం చేస్తుందా అన్న సందేహాలు లేకపోలేదు. అయితే వీటన్నింటిపైన కేసీఆర్ ఏం మాట్లడనున్నారా అన్నది కూడా ఉత్కంఠకు దారి తీస్తుంది. ఇది కేసీఆర్ సూచనతో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారా.. లేక తాను స్వంతంగానే పాదయాత్ర ప్రకటన చేశారా అన్నదానిపైన కూడా స్పష్టత రావాల్సి ఉంది. అయితే వీటన్నింటికి ఎన్నికల ముందు మాత్రమే సమాధానాలు దొరకనున్నాయి. కేటీఆర్ వ్యాఖ్యలపై పార్టీలో కీలక నేతలు హరీశ్ రావు, కవితల స్పందన ఏంటో కూడా వేచి చూడాల్సి ఉంది. కేటీఆర్ ప్రకటనను వారు ఖండిస్తారా సమర్థిస్తారా లేక అవకాశం కోసం వేచి చూస్తారా అన్నది కూడా చూడాలి.రాజకీయాల్లో చాలా సమస్యలకు చిక్కు ముడి విప్పేది కాలమే. సమయం వస్తే తప్ప ఎవరూ బయటపడరు. అలాగే అటు హరీశ్ రావు, కవితలు పార్టీలో సీనియర్లు కావడంతో వారి స్పందన అంత ఈజీగా బయపట్టే టైపు కాదు. కాబట్టి ఈ పాదయాత్ర పార్టీని ఏ తీరం చేర్చుతుందో, మిగతా నేతల స్పందన ఏంటో తెలియాలంటే కొద్ది కాలం వేచి చూడక తప్పదు.

# ఈసారి గోరంగా బయటపడ్డారు

గందరగోళంలో పడేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో పథకాల అమలు, ఆ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిపై ప్రధాని మోదీ తాజాగా వ్యాఖ్యలు చేశారు. 'ఎన్నికల తర్వాత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు చేస్తూనే ఉంటుంది. తాము ఎన్నటికీ అమలు చేయలేమని తెలిసినా హామీలు ఇస్తారు. కానీ, ఈసారి ప్రజల ముందు ఘోరంగా బయటపడ్డారు' అని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. 'నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా చూడండి. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో అభివృద్ధి, ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారాయి. బ్యాడ్ నుంచి వరెస్ట్‌కు చేరాయి. వాళ్లు ఇచ్చిన గ్యారెంటీలు నెరవేరలేదు. ఆ రాష్ట్రాల ప్రజలు భయంకరంగా మోసపోయారు. ఇలాంటి రాజకీయాల వల్ల బలయ్యేది సామాన్యులే. పేదలు, యువకులు, రైతులు, మహిళలు ఈ వాగ్దానాల ప్రయోజనాలను పొందలేకపోవడమే కాదు వారికి ఇప్పటికే అందుతున్న పథకాలను కూడా నీరుగార్చే దుస్థితి వచ్చింది' అని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు.'సాధ్యంకాని వాగ్దానాలను చేయడం సులభమే కానీ వాటిని అమలు చేయడం చాలా కష్టమని కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు గ్రహిస్తోంది. ప్రతి ఎన్నికల్లోనూ వాళ్లు అసాధ్యమైన హామీలను ఇస్తున్నారు. అసాధ్యమని తెలిసినా వాగ్దానాలు చేస్తున్నారు' అంటూ ప్రధాని మోదీ రాసుకొచ్చారు. ఫేక్ ప్రామిసెస్ అఫ్ కాంగ్రెస్ అనే యాష్‌ట్యాగ్‌ను జోడించారు. వరుసగా హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఈసారి పెద్ద రాష్ట్రం మహారాష్ట్రపై కన్నేసింది. ఏక్‌నాథ్ షిండ్ దెబ్బతో మహారాష్ట్రలో కిందటిసారి అనూహ్యంగా అధికారం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ ఈసారి ఉద్ధవ్ థాక్రే శివసేన, శరద్ పవార్ ఎన్సీపీతో కలిసి కూటమి (మహా వికాస్ అఘాడి)గా ఏర్పడి పోటీ చేస్తోంది. కర్ణాటక, తెలంగాణలో ఓటర్లను ఆకర్షించిన పథకాలనే ప్రధాన అస్త్రాలుగా మలచుకొని ఎన్నికల ప్రచారంలో పైచేయి సాధించాలని భావిస్తోంది.ఇలాంటి తరుణంలో మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి (బీజేపీ కూటమి పేరు) నేతలు కూడా ఇదే అంశాన్ని ప్రధానంగా ప్రచారం చేస్తున్నారు. 'పొరుగు రాష్ట్రం తెలంగాణలో 6 గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది కావొస్తున్నా, వాటిని అమలు చేయలేకపోయింది' అని బలంగా ప్రచారం చేస్తున్నారు. ఇదే సమయంలో కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు పథకం ఎత్తేస్తారనే వార్తలు గుప్పుమన్నాయి. ఇవన్నీ మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెడుతున్నాయి. కాంగ్రెస్ అంతర్మథనంలో పడింది. ఇలాంటి సమయంలో పుండు మీద కారం చల్లినట్లు ప్రధాని మోదీ చేసిన విమర్శలు ఆ పార్టీ నేతలను మరింత గందరగోళంలో పడేశాయి. మోదీ వ్యాఖ్యలతో మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బీజేపీ పైచేయి సాధించినట్లైంది.

# మద్యం విక్రయాల్లో సత్తా చాటిన తెలంగాణ

తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. తెలంగాణలో గతేడాది సగటున మద్యం కోసం ఒక్కో వ్యక్తి రూ.1,623 ఖర్చు చేయగా ఏపీలో రూ.1,306 ఖర్చు చేశారు. పంజాబ్‌లో రూ.1,245, ఛత్తీస్‌గడ్‌లో రూ.1,227 ఒక్కో వ్యక్తి ఖర్చుచేస్తున్నట్లు సర్వే వెల్లడించింది. మరోవైపు పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు మద్యంపై తక్కువ ఖర్చు చేస్తున్నట్టు సర్వే రిపోర్టు పేర్కొంది. మద్యంపై అతి తక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రాల జాబితాలో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో ఉండటం గమనార్హం. 2022-23లో పశ్చిమ బెంగాల్‌లో సగటున ఓ వ్యక్తి మద్యంపై కేవలం రూ.4 మాత్రమే ఖర్చు చేసినట్లు సర్వే రిపోర్టు పేర్కొంది. దేశంలో జనాభా ఎక్కువగా ఉత్తరప్రదేశ్‌లో ఒక్కో వ్యక్తి సగటున మద్యంపై ఏడాదికి రూ.49 మాత్రమే ఖర్చు చేస్తుండటం గమనార్హం.తెలంగాణలో ఏ పండుగైనా, పార్టీ అయినా, ఫంక్షన్ అయినా, చావైనా, పుట్టుకైనా, ముక్కతో పాటు చుక్క పక్కాగా ఉండాల్సిందే. ఇక ఎన్నికల్లో అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మద్యం వరదలై పారుతుందన్ని బహిరంగ రహస్యమే. రాష్ట్ర ఖజానాకు అత్యధిక శాతం మద్యం నుంచే రాబడి వస్తుండటం గమనార్హం. దీంతో మద్యంపై ఎక్కువ ఖర్చుచేస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటిస్థానంలో నిలుస్తూ వస్తోంది. తెలంగాణలో 2,620 మద్యం దుకాణాలు ఉండగా.. మరో వెయ్యి వరకు బార్లు, పబ్స్ ఉన్నాయి. ఇటీవల దసరా సందర్భంగా దాదాపు రూ.1,000 కోట్లకు పైగానే మద్యం విక్రయాలు జరిగినట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి. 11 లక్షల కేసుల మద్యం, 18 లక్షల కేసుల బీర్ల విక్రయాలు జరిగినట్టు అబ్కారీశాఖ వెల్లడించింది. ఇక అనధికారికంగా ఇంకెంత మద్యం అమ్ముడుపోయిందని ఆ వైన్ షాపుల యజమానులకే తెలియాలి. దక్షిణ భారతదేశంలో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా బీర్ల విక్రయాలు జరుగుతున్నట్టు ఓ సర్వేలో తేలటం గమనార్హం. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్య బీర్లు తాగిన వారి సంఖ్య 302.84 లక్షలని ఏపీలో 16.9 లక్షల బీర్లు అమ్ముడైనట్టుగా సర్వేలో వెల్లడైంది.

# మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం

మహిళలు పడిన బాధలు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చాను.' అని సీఎం పేర్కొన్నారు.

### టీ చేసిన చంద్రబాబు

కాగా, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభం సందర్భంగా సీఎం చంద్రబాబు స్వయంగా ఓ మహిళా లబ్ధిదారు శాంతమ్మ ఇంటికి వెళ్లి స్వయంగా స్టవ్ వెలిగించి టీ చేశారు. ఈ క్రమంలో టీ తయారీకి అవసరమైన వస్తువులు అందివ్వడంలో అక్కడి వారు కాస్త కంగారుపడుతుంటే కూల్‌గా ఉండాలని తాను వచ్చాననే టెన్షన్ వద్దంటూ చెప్పుకొచ్చారు. టీ చేస్తూనే శాంతమ్మతో మాట్లాడిన సీఎం ఆమె కుటుంబ వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీ మరిగిన తర్వాత ఆయనే వడపోసి అందరికీ ఇచ్చారు. ఈ టీ బిల్లు చెల్లించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌తో చమత్కరించారు. ఆయనకు కూడా అదే స్పీడ్‌తో ఏ నిధుల నుంచి చెల్లించాలంటూ రిప్లై ఇచ్చారు. నీ ఇష్టమని కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తామన్నా అభ్యంతరం లేదన్నారు.

### మహిళకు సొంతింటి హామీ

అనంతరం సీఎం జానకమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి ఒంటరి పింఛను అందజేశారు. స్వయంగా సీఎం తన ఇంటికి రావడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనకు సొంతిల్లు కావాలని ఆమె చంద్రబాబును కోరారు. ఇల్లు కట్టిస్తానని శుక్రవారం నుంచే ఇంటి పని ప్రారంభిస్తారని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# చీనాబ్ బ్రిడ్జిపై కన్నేసిన పాక్

రంగంలోకి దిగిన పాక్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఈ చీనాబ్ బ్రిడ్జి గురించిన కీలకమైన విషయాలు తెలుసుకుంటున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. అయితే ఈ చీనాబ్ వంతెన గురించిన ముఖ్యమైన సమాచారాన్ని పాకిస్తాన్, చైనా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సేకరించినట్లు తెలుస్తోంది. చీనాబ్ వంతెన కంటే ముందు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే వంతెన చైనాలో ఉండేది. తాజాగా చీనాబ్ వంతెన నిర్మాణం పూర్తి కావడంతో ఆ రికార్డు చీనాబ్ బ్రిడ్జికి దక్కింది. అయితే అందుకోసమే చీనాబ్ విషయాలు తెలుసుకునేందుకు చైనా ఆసక్తి చూపిస్తోందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చీనాబ్ రైల్వే వంతెన నిర్మాణం దాదాపు పూర్తయింది. ఇటీవలె అధికారులు ఈ చీనాబ్ వంతెనపై రైలు ట్రయల్ రన్‌ను కూడా విజయవంతంగా నిర్వహించారు. ఇక ఈ చీనాబ్ బ్రిడ్జి నిర్మించడానికి 20 ఏళ్లు పట్టింది. భారత్‌లోని మిగతా ప్రాంతాలతో కాశ్మీర్‌ను అనుసంధానించేందుకు చేపట్టిన ఈ నిర్మాణాన్ని ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ -యూఎస్‌బీఆర్ఎల్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించారు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై నిర్మించిన 275 మీటర్ల పొడవైన షుబాయ్ రైల్వే బ్రిడ్జి పేరుతో ఉన్న వరల్డ్ రికార్డును చీనాబ్ బ్రిడ్జి బద్దలు కొట్టింది. ఫ్రాన్స్‌లోని పారిస్‌లో ఉన్న ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే ఈ చీనాబ్ బ్రిడ్జి ఎత్తు 30 మీటర్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఇక నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తున ఉన్న ఈ రైల్వే వంతెన పొడవు 1,315 మీటర్లు కావడం విశేషం.

# యుద్ధం కావాలంటే యుద్ధమే ఇస్తాం

చేసి ఎంతో బాధ్యత పెట్టారని చెప్పారు. 'గత ఐదేళ్లలో వైసీపీ విధానాల వల్ల వ్యవస్థ పాడైంది. వారి దోపిడీ వల్ల అనేక ఇబ్బందులు తలెత్తాయి. ఎన్నికల్లో వైసీపీని తరిమికొట్టినా కేవలం 11 సీట్లకే పరిమితం చేసినా వారి నోళ్లు ఆగడం లేదు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. సామాజిక మాధ్యమాల ద్వారా ఏది పడితే అది మాట్లాడతామంటే చూస్తూ ఊరుకోం. సోషల్ మీడియాలో ఆడబిడ్డలను ఇబ్బంది పెట్టేలా పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రతి విషయాన్నీ గమనిస్తోంది. ఆడబిడ్డల భద్రత విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా కఠిన నిర్ణయాలు తీసుకుంటాం.' అని పవన్ పేర్కొన్నారు.

### యుద్ధం కావాలంటే యుద్ధమే ఇస్తాం

వైసీపీ వాళ్లకు యుద్ధం కావాలంటే యుద్ధమే ఇస్తామని గొడవ కావాలంటే అభివృద్ధికి పాటుపడే గొడవ ఇస్తామని పవన్ చెప్పారు. ఆడబిడ్డల మాన ప్రాణాలకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడడమే లక్ష్యమని అన్నారు. తాము ఎవరికీ అన్యాయంగా ఎదురు తిరగలేదని ఆడబిడ్డల గురించి, ఇంటి ఆడపడుచుల గురించి అసభ్యంగా మాట్లాడలేదని పేర్కొన్నారు. 'గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు సరిగ్గా అమలు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమాన్ని అమలు చేసి చూపుతోంది. దీపం పథకం కింద ఏడాదికి రూ.2,684 కోట్లు, ఐదేళ్లకు రూ.13,425 కోట్లు ఖర్చు చేస్తుంది. 14 ఏళ్ల క్రితం ఐఎస్ జగన్నాథపురం ఆలయానికి వచ్చాను. ఇక్కడ స్వయంభుగా వెలిసిన లక్ష్మీనరసింహ స్వామిని ఎప్పుడు రాష్ట్రం సుభిక్షంగా ఉంచాలని కోరుకుంటున్నా. జగన్నాథపురంలో రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టబోతున్నాం. ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేస్తాం. హామీలు అమలు కాకుంటే జనసైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుంది. పదవి వచ్చాక పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని.' అని అన్నారు. అంతకు ముందు పవన్ జగన్నాథపురంలో లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో జరుగుతున్న సుదర్శన నరసింహ ధన్వంతరి గరుడాంజనేయ సుబ్రహ్మణ్య అనంత హోమంలో ఆయన పాల్గొన్నారు.

### షర్మిలకు రక్షణ కల్పిస్తాం

జగన్ సోదరి షర్మిలకు రక్షణ కల్పిస్తామని పవన్ కల్యాణ్ అన్నారు. 'షర్మిల నా ప్రాణాలకు రక్షణ కావాలి. అదనంగా సెక్యూరిటీ కల్పించాలి అని అడిగారు. అమ్మా మీ అన్న కల్పించలేకపోయాడేమో కానీ మీ ప్రాణాలకు కూటమి ప్రభుత్వం రక్షణగా ఉంటుంది. ఓ బాధ్యత గల నాయకురాలిగా మీరు ఎన్ని విమర్శలైనా చెయ్యొచ్చు. మీరు అప్పీల్ చేసుకోండి. సీఎం దృష్టికి తీసుకెళ్లి మీకు రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటాం.' అని పేర్కొన్నారు.

# ఏపీలో త్వరలోనే రెడ్ బుక్ మూడో చాప్టర్

అమరావతి (ప్రశ్న న్యూస్) అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. రెడ్ బుక్‌లో ఒక చాప్టర్ ఓపెన్ అయ్యింది రెండో చాప్టర్ కూడా ఓపెన్ అయ్యింది. మూడో చాప్టర్ ఓపెన్ అవ్వాలంటే టీడీపీ ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము,యార్లగడ్డ వెంకట్రావు చాలా కష్టపడాలన్నారు. మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలో భాగంగా అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 14 అడుగుల ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు, కాకర్ల సురేష్, గాలి భానుప్రకాష్‌లు పాల్గొన్నారు. ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో వారికి కచ్చితంగా సినిమా చూపిస్తామని ఈ విషయంలో తగ్గేదే లేదన్నారు మంత్రి లోకేష్. తాను యువగళం పాదయాత్ర సమయంలో గన్నవరం సభలో కొన్ని హామీలు ఇచ్చానని అవి గుర్తున్నాయన్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదని త్వరలోనే రెడ్ బుక్ మూడో చాప్టర్ కూడా తెరుస్తామన్నారు. గత ప్రభుత్వంలో తాను కూడా ఒక బాధితుడునేనని యవగళం పాదయాత్రలో తనను ఎంతగానో ఇబ్బందిపెట్టారని ఆ సమయంలో తనకు అండగా నిలిచింది టీడీపీ కార్యకర్తలన్నారు. అందుకే ఆ రోజే తాను రెడ్ బుక్ గురించి చెప్పానని అప్పటి ముఖ్యమంత్రి పట్టించుకోలేదన్నారు.

ఇప్పుడు ఆయన భయపడుతూ గుడ్ బుక్ తీసుకువస్తానని నోట్ బుక్‌లో ఏమి రాయాలో అర్థం కావడం లేదని సెటైర్లు పేల్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో ముందుకు సాగుతామని రాష్ట్రం అప్పుడే ముందుకు వెళుతుందన్నారు లోకేష్. రెడ్ బుక్కే కాదు పెట్టుబడులు కూడా రాష్ట్రానికి తీసుకువెళ్లాలని ప్రజలు మనపై గురుతరమైన బాధ్యత పెట్టారన్న సంగతి ఎమ్మెల్యేలు గుర్తించాలన్నారు. ఏపీలో పెట్టుబడుల కోసం అమెరికాలో ఎంతో మందిని కలిసానని కానీ ఈ సభ తనకు సూపర్ కిక్ ఇచ్చిందన్నారు. అందరూ ఎన్నారైలు అంటారు కానీ తాను మాత్రం ఎమ్మారైలు (ఎంఆర్ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్) అని పిలుస్తానన్నారు. ఎంతోమంది ఉపాధి అవకాశాల కోసం అమెరికా వచ్చారు కానీ వారి ఆలోచన అంతా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయాలని ఉంటుందన్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రపంచం మొత్తం ఆంధ్ర రాష్ట్ర వైపు చూస్తోందన్నారు లోకేష్.

టీసిఎస్ ఆంధ్రప్రదేశ్‌కు రావడానికి చంద్రబాబు కారణమన్నారు. టీడీపీకి బలం కార్యకర్తలే ఎన్టీఆర్ ఏ ముహూర్తాన తెలుగుదేశం పార్టీ స్థాపించారో కానీ భారతదేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు కేవలం తెలుగుదేశానికి ఉన్నారన్నారు. రాష్ట్రంలో కూటమి పార్టీ గెలుపు ఏ ఒక్కరిదో కాదని ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్క తెలుగువారిదన్నారు. గతంలో సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే కేసులు పెట్టి లుక్ అవుట్ నోటీసులు ఇచ్చేవారని కానీ వాటికి కూడా భయపడకుండా అందరూ అండగా నిలబడ్డారన్నారు. ఏపీ ఎన్నికల్లో దేశంలో ఏ పార్టీకి రానంత మెజార్టీని ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఇచ్చారన్నారు.

# త్వరలో తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి

కారణం ఏంటని పార్టీ అధిష్ఠానం కూడా ఆరా తీసిందంటూ మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. మూసీ అంశంపై పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు నేరుగా సోనియా గాంధీకి పరిస్థితి వివరించి రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేసినట్టుగా చెప్పుకొచ్చారు. రంగంలోకి దిగిన సోనియా గాంధీ డీకే శివకుమార్‌కు చెప్పి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి కనుక్కోమన్నారని కానీ డీకే ఫోన్ కూడా రేవంత్ రెడ్డి లిఫ్ట్ చేయలేదంటూ కీలక కామెంట్లు చేశారు. దీన్ని రేవంత్ రెడ్డే స్వయంగా చిట్ చాట్ ఒప్పుకున్నారని గుర్తు చేశారు. ఏఐసీసీకి వస్తున్న ఫిర్యాదులు గమనిస్తున్న తీరును చూస్తే రేవంత్ రెడ్డికి ప్రత్యామ్నాయం ఎవరు అని పార్టీ ఆలోచిస్తోందంటూ మహేశ్వర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం కోసం రేసులో ఉన్న ముగ్గురు సీనియర్ మంత్రులు.. తెలంగాణలోని పరిస్థితులను అధిష్ఠానానికి పూస గుచ్చినట్టు వివరిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదంతా గ్రహించిన రాజగోపాల్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సీఎం అవుతారని, తన నాలుకపై మచ్చలున్నాయని చెప్పినట్టుగా గుర్తుచేశారు. ఇదే క్రమంలో మహేశ్వర్ రెడ్డి పలు సంచలన విషయాలు తెలపగా ఆ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే

మంత్రి మండలి నిర్ణయం మేరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి సమగ్ర సర్వే చేపట్టాలని తీర్మానించినట్టు పొన్నం పేర్కొన్నారు. రాష్టంలో వెనుకబడిన తరగతుల, ఎస్సీ,ఎస్టీ పౌరులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి రాజకీయ అవకాశాలను ప్లాన్ చేసి అమలు చేయడానికి గాను 16 ఫిబ్రవరి 2024 రోజున అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానించామని తెలిపారు. ఈ మేరకు నవంబర్ 6 నుంచి 85,000 మంది ఎన్యూమరేటర్లు, ప్రతి 10 మంది ఏన్యూమరేటర్లకు ఒక పరిశీలకుడుగా.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారుల పర్యవేక్షణలో ప్రతి ఇంటికి సమగ్ర సమాచార సేకరణ చేయనున్నట్టు మంత్రి తెలిపారు. డేటా ఎంట్రీ చేయడంతో పాటుగా 30 నవంబర్ లోపు ఈ సమాచార సేకరణ పూర్తి చేయాలని ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలని మంత్రి కోరారు. దేశంలో తొలిసారిగా రాష్ట్రంలో రాహుల్ గాంధీ మాట ప్రకారం జరుగుతున్న ఈ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ఈ సర్వే రాబోయే కాలంలో అన్ని రకాల పథకాలు అందేందుకు ఇది ఒక మెగా హెల్త్ చెకప్ లాగా సమాచారంతో పాటుగా భవిష్యత్ ప్రక్రియ పూర్తి చేయడానికి ఉపయోగపడుతుంది కాబట్టి తప్పకుండా ప్రతి ఒక్కరూ సమాచారం సేకరిస్తున్నవారు, సమాచారము తెలుపుతున్న ప్రతి తెలంగాణ బిడ్డ ఈ యొక్క సర్వే లో భాగస్వాములై సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖలో కోరారు.

# అక్రిడిటేషన్ కార్డులను వెంటనే మంజూరు చేయాలని వినతి పత్రం అందజేత

## అర్హులైన జర్నలిస్టులకే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని టీ జె ఎస్ ఎస్ డిమాండ్



**నిజామాబాద్ (ప్రశ్న న్యూస్)** జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం యూనియన్ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీజేఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు డి. ఎల్. యన్.చారి మాట్లాడుతూ, ఓ పత్రిక సంపదకుడిగా జర్నలిస్టుల కష్టసుఖాలపై తనకు ఎంతో అవగాహన ఉందని అన్నారు.సమాజ హితం కోసం జర్నలిస్టులు కృషి చేయాలని అలాంటి వారిని ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు. ప్రస్తుత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానంగా అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పవిత్రమైన వృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న జర్నలిస్టులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాంటి కలుపు మొక్కలను ఏరి వేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉంటుందన్నారు.అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన పథకాలను నిజామాబాద్ డిపిఆర్ఓ అందకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జర్నలిస్టుల పట్ల వివక్షత చూపుతున్న డిపిఆర్ఓ తప్పు ని సరిదిద్దుకొని అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్, హెల్త్ కార్డులను కేటాయించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పట్ల నిజాబాద్ డిపిఆర్ఓ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని,ఈ విషయంపై తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో

# ఆంధ్ర రాష్ట్ర అవతరణ వేడుకలు

**పిడుగురాళ్ల :** ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా శుక్రవారం పిడుగురాళ్ల పట్టణంలోని వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు మరియు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి సేవాసమితి జిల్లా కోశాధికారి జీవీఎన్ మునేశ్వరావు, ఫౌండర్ కొత్త వెంకట చలపతిరావు, సహాయ కార్యదర్శి కొప్పరపు శివయ్య, కోశాధికారి కొలిపాకుల కృష్ణ, ఉపాధ్యక్షులు కట్టమూరి నాగేశ్వరరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు చందోల శివ కృష్ణారావు, శ్రీ వాసవి అమ్మవారి దేవస్థానం మాజీ అధ్యక్షులు జూలకంటి సుబ్రహ్మణ్యం, పుర ప్రముఖులు కొత్త లక్ష్మీనారాయణ, లఘువరపు సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్లలో ఎన్టీఆర్ భరోసా

# ఇంటింటికి పెన్షన్ల పంపిణీ

### - పట్టణ టిడిపి అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజు వెల్లడి

**పిడుగురాళ్ల** ఉదయం 5 గంటలకు పిడుగురాళ్ల పట్టణంలోని పాత మాదిగ పల్లె 17, 18 వార్డులలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల ప్రకారం నవంబర్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా ఇంటి ఇంటికి పింఛన్ల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పిడుగురాళ్ల పట్టణ టిడిపి అధికార ప్రతినిధి మంద డేవిడ్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ ఆఫీసు సిబ్బంది, పదవ సచివాలయం పింఛన్ల పంపిణీకి సంబంధించిన అడ్మిన్ తేజ, సిబ్బంది మరియు17, 18 వార్డుల కు సంబంధించిన వార్డు ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు బూత్ కన్వీనర్లు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం

**సిద్ధిపేట** సిద్దిపేట పోలీసు కమిషనర్ అనురాధ శుక్రవారం కమిషనరేట్ లో హోం గార్డ్స్ లో భేటీ అయ్యారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. హోంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. మరియు రైన్ కోట్స్ హెల్త్ కార్డు, గురించి పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని పదిమంది గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు.

ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.

## పోలీసుల అదుపులో అఘోరి..

# స్వగ్రామానికి తరలింపు

**సిద్దిపేట** నాగసాదు అఘోరీ ని పోలీసులు అదుపులోకి తీసుకుని స్వగ్రామానికి తరలించారు. దీపావళి రోజున హైదరాబాద్ ముత్యాలమ్మ గుడిలో ఆత్మార్పణ చేసుకుంటానని అఘోరీ ప్రకటించిన విషయం తెలిసిందే. సిద్దిపేట పోలీసులు అదుపులోకి తీసుకుని స్వగ్రామమైన నెన్నెల మండలం కుశ్నపల్లిలో తల్లిదండ్రుల వద్దకు తరలించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి రాజన్న ఆలయ ఆవరణలోని దర్గాను కూల్చివేయాలని అఘోరి కామెంట్ చేసింది. శుక్రవారం ఆత్మార్పణ చేసుకుంటానని పెట్రోల్ క్యాన్ కారులో పెట్టుకుని తిరుగుతోంది. సిద్దిపేట వద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని స్వగ్రామానికి తరలించారు.

## ఎనిమిది మందిపై అట్రాసిటీ కేసు నమోదు

**- సీఐ దొర రాజు**

**మండపేట** ముగ్గురు దళిత యువకులపై అగ్రవర్ణాల దాడి ఘటనలో ఏడిద గ్రామానికి చెందిన ఎనిమిది మంది పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు మండపేట రూరల్ సీఐ పి. దొర రాజు తెలిపారు. శుక్రవారం ఉదయం ఆయన మాట్లాడుతూ 8 మందితో పాటు మరి కొందరు ఈ కేసులో నిందితులుగా వున్నారని, వారందరినీ గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం చేసే విషయం లో కొన్ని వివరాలు వెల్లడి చేయడం కేసు పురోగతికి అడ్డు వస్తుందని వెల్లడించేందుకు నిరాకరించారు.

# పోగాకు కలప దగ్ధం

**- కౌలు రైతుకు పది లక్షలు నష్టం**

**ఏలూరు** ఏలూరు జిల్లా లింగపాలెం మండలం లింగపాలెం గ్రామంలో కవులు రైతు మట్టా రామారావుకి 10 లక్షల నష్టం వాటిల్లింది. బాధితుడు మట్టా రామారావు తెలిపిన వివరాలు ఈలా ఉన్నాయి 25 ఎకరాల్లో సాగు చేసేందుకు నాటు పొగాకు నారుమళ్లు కౌలు రైతు మట్టా రామారావు సిద్ధం చేశారు. నాటు పొగాకు సాగుకు అవసరమైన కలపను సిద్ధం చేసుకున్నారు కలపను రెండు ప్రాంతాల్లో గుట్టలుగా ఏర్పాటు చేసుకున్నారు మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పొగాకు కలపను దగ్ధం చేశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు ధర్మాజీగూడెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు బుధవారం ఉదయం రామారావు పొలానికి 25 ఎకరాల్లో సాగు చేసేందుకు సిద్ధంగా ఉంచిన పొగాకు నారుమల్లు మాడిపోయి కనిపించాయి రాత్రి సమయంలో దుండగులు నారుమళ్లపై కలుపుమందు పిచికారి చేసి ఉంటారని అలాగే కలపను దగ్ధం చేశారని మట్ట రామారావు పేర్కొన్నారు.

## ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ కూటమి

**- గుడ్ గవర్నెన్స్ పై బీజేపీ కూటమి**

**ముంబై :** నామినేషన్ల పర్వం దాదాపు కొలిక్కి రావడంతో మహారాష్ట్ర ఎన్నికల పోరు మేజికల్ టర్న్ తీసుకోబోతోంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత రెండు ప్రధాన కూటములకూ డూఆర్‌డై సిట్యువేషన్ ఇది. ఈసారి కౌన్ బనేగా మహారాష్ట్ర సీఎం.. అనే చర్చ ఒకటైతే, తెలంగాణలో సూపర్‌హిట్ కొట్టిన రాహుల్‌గాంధీ గ్యారంటీ కార్డ్ మహారాష్ట్రలో వర్కవుటౌతుందా అనేది మరో సస్పెన్స్..! గ్యారంటీ కార్డుపై శత్రు కూటమి ఇప్పటికే సీరియస్‌గా సెటైర్లందుకుంది..కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల సెంటిమెంట్‌ను మహారాష్ట్రలో కూడా ప్రయోగించబోతోందన్న వార్తలు అక్కడి పాలిటిక్స్‌లో వేడి పుట్టించేశాయి. బీజేపీ నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు.

రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లో అడ్డం తిరిగిన గ్యారంటీ కార్డు, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్‌లో వ్యతిరేకత కూడగట్టిన గ్యారంటీ కార్డు.. మహారాష్ట్రలో ఎలా పని చేస్తుందని, కాంగ్రెస్ ఎక్స్‌పరిమెంట్‌పై సెటైరేశారు ఫడ్నవీస్.అటు.. ఈసారి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఛాన్స్ ఎవరికి దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. మహా యుతి కూటమి గెలుపు ఖాయమని, బీజేపీ నేతకే సీఎం సీటు దక్కుతుందని ఓఔా అధినేత రాజ్‌థాకరే చేసిన కామెంట్లు కాక రేపుతున్నాయి. మహా యుతి కూటమికి మేజిక్ ఫిగర్ రాదని, బయట నుంచి తాము మద్దతిస్తామని కూడా చెప్పారు రాజ్‌థాకరే. ప్రస్తుతానికి రెండు కూటములకూ దూరంగా ఉంది రాజ్‌థాకరే పార్టీ. ఆయన వ్యాఖ్యలు మాత్రం రెండు కూటముల్లోనూ అంతర్గతంగా కలకలం రేపాయి. ముఖ్యంగా శివసేన-షిండే వర్గం తాజా పరిణామాల్ని సీరియస్‌గా గమనిస్తోంది.మహారాష్ట్రలో నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరి తేదీ నవంబర్ 4. ఆలోగా రెబల్ అభ్యర్థుల్ని దారికి తెచ్చుకుని, నామినేషన్లను వెనక్కు తీసుకునేలా మంతనాలు షురూ చేశాయి పార్టీలన్నీ. అటు.. ఎమ్‌వీఏ కూటమి 11 స్థానాల్లో.. మహా యుతి కూటమి 4 చోట్ల ఇప్పటికీ అభ్యర్థుల్ని ప్రకటించనే లేదు.మహా యుతి కూటమి తరఫున ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, నితిన్ గడ్కరీ, యోగి ఆదిత్యనాథ్ లాంటి స్టార్ క్యాంపెయినర్లు ప్రచార షెడ్యూల్ ఖరారు చేసుకుంటున్నారు. మహా వికాస్ అఘాడీ తరఫున ప్రచారం కోసం రాహుల్‌గాంధీ సుడిగాలి పర్యటన చేపడతారని పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టోను నవంబర్ 6న ముంబైలో విడుదల చేయనున్నారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తోపాటు శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే హాజరుకానున్నారు.288 మంది సభ్యులున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నవంబర్ 20న పోలింగ్ జరగనుండగా, మూడు రోజుల తర్వాత ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల కమిషన్‌కు 7,995 మంది అభ్యర్థులు 10,905 నామినేషన్లు దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. మరో వారం రోజుల్లో మహాగల్లీల్లో లౌడ్‌స్పీకర్లు మోతెక్కిపోవడం మాత్రం గ్యారంటీ..!

## తెలంగాణలో రెడ బుక్,

# బ్లాక్ బుక్ పాలిటిక్స్

**హైదరాబాద్ :** బ్లాక్ బుక్, రెడ్ డైరీ, రెడ్ బుక్ ఈ పదాలు ఇప్పుడు తెలంగాణలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. మీ పేర్లు రాసుకుంటున్నాం.. అధికారంలోకి వచ్చాక అంతు తెలుస్తామంటూ బ్లాక్ బుక్, రెడ్ డైరీలను చూపిస్తున్నారు. ఇంతకీ ఎవరి పేర్లు రాస్తున్నారు.. రాసుకతిని ఏం చేయబోతున్నారు? అన్నదీ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఏపీ ఎన్నికలకు ముందు టీడీపీ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ప్రతిసారీ మాట్లాడుతూ రెడ్ డైరీ ప్రస్తావించారు. అధికారుల పేర్లు రాసుకుంటున్నాను అధికారంలోకి వచ్చాక సంగతి చెప్తాను అంటూ ప్రతిసారి స్టేట్‌మెంట్ ఇచ్చాడు నారా లోకేష్. ఇప్పుడు తెలంగాణలో తాజాగా అలాంటి హెచ్చరికలు వినిపిస్తున్నాయి. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బ్లాక్ బుక్ అంటూ తెలంగాణలో ఈ కాన్సెప్ట్ మొదలుపెట్టాడు. ప్రతి ప్రెస్ మీట్‌లోనూ బ్లాక్ బుక్ చూపించి అధికారులకు వార్నింగ్ ఇస్తున్నాడు.మొదటగా హుజూరాబాద్ ఆర్టీఏ అధికారులు, హుజూరాబాద్ ఎంఈవో, ఇలా కొంతమంది పోలీసు అధికారుల పేర్లు రాసుకున్నాను అంటూ ప్రకటించారు. తన ఇంటిపై దాడి జరిగినప్పుడు ఏ పోలీస్ అధికారులు ప్రత్యర్థులకు సహకరించారో వారి పేర్లను నోట్ చేసుకున్నాను అంటూ చెప్పుకొచ్చారు. ఇక తాజాగా తనపై డ్రగ్స్ కేసులో ఇరికించే కుట్ర జరిగిందని, అందుకు సహకరించిన పోలీసు అధికారుల పేర్లను మరోసారి బ్లాక్ బుక్ లో రాసుకున్నాను అంటూ చెప్పారు.

వచ్చే ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ అని, అధికారంలోకి వచ్చిన తర్వాత బ్లాక్ బుక్ లో ఉన్న పేర్లు ఉన్నవారికి అన్ని బ్లాక్ డేస్ అంటూ చెప్పారు. ఇక మాజీ మంత్రి హరీష్ రావు కూడా వనపర్తి రైతు ధర్నాలో మాట్లాడుతూ.. అత్యుత్సాహం చూపిస్తున్న పోలీస్ అధికారుల పేర్లను తాను రెడ్ డైరీలో రాసుకుంటున్నాను అంటూ బహిరంగ వేదికపైనే చెప్పారు. అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరినీ వదిలిపెట్టం అన్నారు హరీష్ రావు. ఇదే బీఆర్ఎస్ పార్టీలోని ఇంకొంతమంది నేతలు రెడ్ బుక్ లో ఓవరాక్షన్ చేస్తున్న ఆఫీసర్ల పేర్లు రాసుకుంటున్నామంటూ చెబుతున్నారు. ఇంతకీ ఈ ప్రకటనలు దేనికి సంకేతం..అయితే అధికారులను బెదిరించడానికా అంటే కాదని ఇంటర్నల్‌గా చెప్తున్నారు ప్రతిపక్ష నేతలు. కింద స్థాయి కేడర్ కి, కార్యకర్తలకి ధైర్యం నింపడం కోసమే ఇలాంటి టెక్నిక్స్ వాడుతామని అంటున్నారు. దాంతోపాటు అధికారులను కొంత భయం ఉంటుంది.. ప్రభుత్వాలు మారితే ఇబ్బందులు ఎదుర్కొంటామని సంకేతాలు ఉంటాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్లో రెడ్ బుక్ లో పేర్లు బయటకు రాకపోయినా కొంతమంది అధికారులు ఇప్పుడు పడుతున్న ఇబ్బందుల ఇందుకు ఉదాహరణ అని చెప్తున్నారు బీఆర్ఎస్ నేతలు. అక్కడ ఐఏఎస్, ఐపీఎస్ నేతలు కేసుల్లో ఇరుక్కుని పడుతున్న కష్టాలను చూసైనా తెలంగాణలో ఉన్న అధికారులు మారాలని కోరుతున్నారు.

## శివకేశవులకు ప్రీతికరమైన మాసం

# కార్తీక మాసం

## - నేటి నుండి కార్తికమాసం ప్రారంభం



కార్తీక మాసము తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల, పౌర్ణమి రోజున కృత్తిక నక్షత్రము (అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసిన రోజు) కావున ఈ నెల కార్తీకము.హిందువులకు ఈ నెల శివుడు మరియు విష్ణువు లిద్దరి పూజ కొరకు చాలా పవిత్రమైనది. ఈ కార్తీకమాసము స్నానములకు మరియు వివిధ వ్రతములకు శుభప్రథమైనది.స్కంద పురాణంలో ఈ విధంగా పేర్కొనబడినది:న కార్తికసమో మాసో న కృతేన సమం యుగమ్,న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్.అర్థం: కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదు; సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదు; వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు; గంగానది వంటి ఇతర నదేదీ లేదు.ధార్మిక యోచనలు కలిగిన ప్రజలు ఏకభుక్తము, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి దగ్గర దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి, దీపదాన ఫలితాన్ని పొందవచ్చును.కార్తీక మాసంలో ఉభయ పక్షములందు అనేక వ్రతములు ఉన్నాయి. అయ్యప్ప దీక్ష ఈ నెలలో ప్రారంభమై మకర సంక్రాంతి వరకు కొనసాగుతుంది.చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో, ఆ నక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించుట వలన ఈ మాసానికి కార్తీక మాసమని పేరు. కార్తీక మాసమునకు సమానమైన మాసము, విష్ణుదేవునికంటే సమానమైన దేవుడు, వేదములకు సమానమైన శాస్త్రములు, గంగకంటే పుణ్యప్రథములైన తీర్థములు లేవన్నది పురాణ వచనం. కార్తీక మాసము అత్యంత పవిత్రమైంది. మహిమాన్వితమైంది. శివ కేశవులకి ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో దేశం నలుమూలలా ఉన్న ఆలయాలలో రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, రుద్ర పూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభీష్టాలను తీరుస్తాడు అందుకే ఆ స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది. 'అభిషేక ప్రియః శివః' శివునికి అలంకారాలతో రాజోపచారములతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడ్ని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతి చెందుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలగ చేస్తుంది. ఈ మాసంలో శివార్చన చేసినవారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని శ్రీవృక్ష పత్రములతో (బిల్వదళములు) పూజించిన స్వర్గమున లక్ష సంవత్సరములు జీవించును. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండురూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతి, కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధ నారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయం ఈ ప్రదోషకాలంగా చెప్పబడింది. ప్రదోషకాలంలో శివారాధన, శివదర్శనంచేసుకుంటే శివుని అనుగ్రహానికి పాత్రులగుదురు. శివాలయములో ప్రార్థన, లింగార్చన, బిల్వార్చన వంటి పుణ్య కార్యములు ఆచరించుట ఈ మాసంలో విశేష ఫలాన్ని ప్రసాదిస్తాయి. అష్టోత్తర లింగార్చన, మహా లింగార్చన, సహస్ర లింగార్చన ఉత్తమోత్తమమైన అర్చన. ఈ మాసంలో ఈ అర్చనలు చేస్తే సంవత్సర మొత్తం చేసిన ఫలాన్నిస్తాయి. తులసి దళాలతో శ్రీ మహావిష్ణుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం అని శాస్త్ర వచనం. ఈ మాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడతాడు. 'కార్తీక దామోదర ప్రీత్యర్థం' అని ఈ మాసాన వ్రత దీక్ష ఆచరించాలి. తులసి చెంత హరిపూజ పుణ్యప్రదం. సత్యనారాయణ వ్రతం, విష్ణు సహస్రనామ పారాయణ, రుద్రాభిషేకాలు చేయడం శ్రేష్టం. శివానుగ్రహానికి, విష్ణువు అనుగ్రహానికి ఈ మాసం ఉత్కృష్టమైంది. కార్తిక మాసంలో ఏమంత్ర దీక్ష తీసుకున్నా మంచి ఫలితాలను ఇస్తుందని శాస్త్ర వచనం. 'కార్తిక పురాణం' రోజుకో అధ్యాయం పారాయణ చేయడం శుభకరం. ఈ మాసం మొదటినుండి సూర్యోదయానికి పూర్వమే నదీస్నానం అత్యంత ఫలప్రదం. కార్తీక నదీ స్నాన విషయంలో ఆరోగ్య సూత్రం కూడా ఇమిడి ఉంది. నదీ జలాలు కొండలలోను, కోనలలోను, చెట్టు పుట్టలను తాకుతూ ప్రవహిస్తాయి. అలా ప్రవహించడం ద్వారా ఎన్నో వనమూలికల రసం నదీ జలాల్లో కలుస్తుంది. ఈ మాసంలో గృహిణులు, యువతులు వేకువనే స్నానం చేసి తులసి కోట ముందు దీపారాధన చేసి గౌరీదేవిని పూజిస్తే ఈశ్వరాను గ్రహంతో సౌభాగ్యాన్ని, సకల శుభాలను పొందుతారు. మాసమంతా స్నాన విధిని పాటించలేని వారు పుణ్య తిథులలోనైనా స్నానం ఆచరించాలి. కార్తీక మాసం మొదలునుండే 'ఆకాశదీపం' ప్రారంభమవుతుంది.

ఉభయ సంధ్యలలో గృహమందు, పూజామందిరంలోను, తులసి సన్నిధిలోను, ఆలయమలలో దీపారాధన, ఇహ, పర సౌఖ్యాలను కలగచేస్తుంది. ఈ మాసం దీపారాధనకి ప్రశస్త్యం. దీపదానమందు ఆవునెయ్యి ఉత్తమం. మంచి నూనె మధ్యమము. ఏకాదశి అత్యంత విశేషమైనది. 'ఉత్థానైకాదశి' కార్తీక శుద్ధ ద్వాదశి కార్తీక పౌర్ణమి లాంటి దినాలు ప్రశస్తమైనవి.

## ప్రజా క్షేత్రంలోకి అసిస్టెంట్ ప్రొఫెసర్

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా మేధావుల సభలో అడుగు పెట్టేందుకు సిద్ధమైనట్లు గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పులి ప్రసన్న స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీ నుంచి పోటీ చేయాలనేది నిర్ణయించుకోలేదని, పాలిటిక్స్ లో మార్పుకోసం ఎన్నికల బరిలో నిలుస్తానని పులి ప్రసన్న హరికృష్ణ స్పష్టం చేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండలం గుండన్నపల్లికి చెందిన పులి ప్రసన్న హరికృష్ణ అసిస్టెంట్ ప్రొపేసర్ ఉద్యోగానికి రాజీనామా చేశాడు. లేఖను గజ్వేల్ లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కు రాజీనామా లేఖను అందజేసి ర్యాలీగా కరీంనగర్ కు చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉద్యోగానికి రాజీనామా చేసి త్వరలో జరగనున్న కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైనట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వృక్షశాస్త్రములో ఖష్ట్ర.ఆ చేస్తున్నారు.2008లో ఉమ్మడి రాష్ట్రంలో నిర్వహించిన జూనియర్ లెక్చరర్ పరీక్షలో ప్రసన్న హరికృష్ణ ప్రతిభ చూపి ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా ఉద్యోగం పొందారు. అదే సమయంలో స్థానిక మారుమూల ప్రాంత నిరుపేద విద్యార్థులకు ఉచిత ఎంసెట్ తరగతులు నిర్వహించారు.

అనంతరం సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న కాలంలో డిగ్రీ లెక్చరర్ గా పదోన్నతి పొందారు.ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కరీంనగర్ లోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న కాలంలో సివిల్ సర్వీస్ అభ్యర్థుల కోసం "మిషన్ టు ముస్సోరి" కార్యక్రమం, పోటీ పరీక్షలైన గ్రూప్స్, ఎస్.ఐ, కానిస్టేబుల్ పరీక్షలకు ఉచిత గైడెన్స్ కోచింగ్ తో పాటు సెంట్రల్ యూనివర్సిటీ, ఇతర యూనివర్సిటీల పిజీ ప్రవేశ పరీక్షలకు అవసరమైన కోచింగ్ ఉచితంగా అందించారు.కొంతకాలం లక్షెట్టిపేట్ లో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో పని చేసి ప్రస్తుతం ఉమ్మడి మెదక్ జిల్లా గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తు రాజీనామా చేసి రాజకీయ అరంగేట్రం చేశారు.పులి ప్రసన్న హరికృష్ణ సుమారు 18 సంవత్సరాలుగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎంతోమంది నిరుద్యోగ అభ్యర్థులకు బాసటగా నిలిచారు.

తన బోధన ద్వారా మోటివేషనల్ స్పీచ్ ల ద్వారా, గైడెన్స్ కౌన్సిలింగ్, పోటీ పరీక్షల పుస్తక ప్రచురణ సంస్థల్లో అగ్రగామిగా పేరొందిన విన్నర్స్ పబ్లికేషన్స్ సలహాదారునిగా ఉద్యోగ మార్గదర్శనం చేసి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దారు.పోటీ పరీక్షల శిక్షకునిగా నిరుద్యోగుల సమస్యలను, ప్రభుత్వ ఉద్యోగిగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గర ఉండి చూసిన ఆయన, వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార సాధనలో తోడ్పాటును అందించారు. ప్రసన్న హరికృష్ణ పుస్తకాలు చదివి గైడెన్స్, కౌన్సిలింగ్ క్లాస్ లు విన్న లక్షలాదిమంది నిరుద్యోగులు ఈ రోజు ఉభయ తెలుగు రాష్ట్రాలలో జూనియర్ అసిస్టెంట్ స్థాయి నుండి కలెక్టర్ వరకు ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.ఒక పక్క ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే మరోపక్క సమయం దొరికినప్పుడల్లా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. అక్కడక్కడా జాబ్ మేళాలను నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించారు. రాష్ట్రంలో చాలా చోట్ల గ్రంథాలయాలకు లక్షలాది రూపాయల విలువ చేసే పుస్తకాలను ఉచితంగా అందజేశారు.ఆర్థిక స్థోమత లేని నిరుద్యోగ అభ్యర్థులకు పోటీ పరీక్షలకు సంబంధించిన నాణ్యమైన పుస్తకాలను ఉచితంగా అందజేశారు. నిష్ణాతులైన అధ్యాపకులు కలిగి ఉన్న విన్నర్స్ ఆన్లైన్ అనే సంస్థ ద్వారా ఉచితంగా కోర్సులను అందించి నిరుద్యోగుల పట్ల తన ఉదారతను చాటుకున్నారు. చదువుకోవాలని ఆసక్తి ఉండి పేదరికం కారణంగా చదువుకు దూరమైనవారికి, అనాథ పిల్లలకు ఆర్థిక సహాయాన్ని అందించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దారు.ఎంతోమంది నిరుపేద అభ్యర్థులకు తన దగ్గరే ఆశ్రయం కల్పించి వారికి అండగా నిలిచా పేద విద్యార్థుల ఉన్నత విద్య ఖర్చులను తానే భరించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం ఉద్యోగ బాధ్యతలు నోచుకోని వారికి ఆర్థిక చేయూతను అందించి వారి కుటుంబాలలో వెలుగులు నింపారు. కేరళ, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో వరదలు సంభవించినప్పుడు సామాజిక బాధ్యతగా ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ విధంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు.

నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యలు వాటి పరిష్కారాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న ప్రసన్న హరికృష్ణ ను గెలిపించుకుంటే చట్ట సభల్లో వారి గొంతుకగా నిలబడడంతో పాటు, అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని

## రైతులను నిండా ముంచిన వాన

**మెదక్** మెదక్ జిల్లా రామాయంపేటలో గురువారం నాడు అరగంట పాటు వర్షం దంచుకొట్టడంతో వరి ధాన్యం తడిచిపోయింది. రోడ్లపై, కల్లాల్లో ధాన్యం అరబెట్టడంతో వరి వరదకు కొట్టుకుపోయింది. రైతులు, రైతు కుటుంబసభ్యులు ధాన్యం రాశుల్లో నీటిని తీసేందుకు శ్రమించారు. వర్షంలోనే ధాన్యాన్ని కాపాడుకునేందుకు ఇబ్బందులు పడ్డారు.

## కాల్దారిలో పెన్షన్ పంపిణీలో పాల్గొన్న మంత్రి దుర్గేష్



**నిడదవోలు** నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం కాల్దారి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రజల సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్ డబ్బును పంపిణీ చేసారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం. పేదల కళ్లలో ఆనందం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు తదితరులు పాల్గొన్నారు.

## పైనో రైలు...కిందో రైలు...

**వరంగల్ :** దేశ రాజధాని ఢిల్లీ వైపు నుంచి వచ్చే రైలు మార్గం వడ్డేపల్లి చెరువు దగ్గరకు రాగానే వై ఆకారంలో రెండుగా చీలిపోతుంది. ఒకవైపు వెళ్తే కాజీపేట మార్గం. ఇది కిలోమీటరు దూరం. మరోవైపు వెళ్తే వరంగల్ స్టేషన్. ఇది 10 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఢిల్లీ - సికింద్రాబాద్ రైళ్లు కాజీపేట మీదుగా.. ఢిల్లీ - విజయవాడ మార్గంలోని రైళ్లు వరంగల్ రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి. మూడు వైపులా రైళ్ల రాకపోకలతో వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో రైల్వే ట్రాక్ రద్దీగా మారుతుంది. రద్దీ సమస్యను తగ్గించడానికి రైల్వేశాఖ వినూత్నంగా ఆలోచించింది. రైల్ అండర్ రైల్ వంతెన నిర్మాణం చేపట్టింది. రూ.125 కోట్ల వ్యయంతో, 21.47 కి.మీ. మేరకు భూగర్భ మార్గాన్ని నిర్మిస్తున్నారు. కోమటిపల్లి నుండి వడ్డేపల్లి చెరువు వరకు, భూగర్భంలో 340 మీటర్ల మేర సొరంగ మార్గాన్ని నిర్మిస్తున్నారు. కోమటిపల్లి దగ్గర భూఉపరితలం నుండి రైలు మెల్లమెల్లగా కిందికి దిగుతుంది. అండర్‌గ్రౌండ్‌లో సుమారు 340 మీటర్లు ప్రయాణం చేసి, ఆ తర్వాత మెల్లమెల్లగా పైకి వెళ్తూ వడ్డేపల్లి చెరువు దగ్గర భూ ఉపరితలానికి చేరుకుంటుంది. ఈ బైపాస్ పూర్తయితే హసన్‌పర్తి రోడ్ నుంచి అటు వరంగల్ వైపు, ఇటు కాజీపేట వైపు రైళ్లను ఒకేసారి పంపించొచ్చని అధికారులు తెలిపారు. బల్లార్షా నుంచి కాజీపేట, వరంగల్ వైపు వచ్చే రైళ్లకు క్రాసింగ్ సమస్యలు తీరిపోతాయని రైల్వే అధికారులు వెల్లడించారు.ఈ బైపాస్ నిర్మాణం అద్భుతంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు.

# చంద్రబాబు పేరు చెప్పగానే దిగ్గజ కంపెనీల రెడ్ కార్పెట్ వెల్కమ్

- సిబిఎన్ బ్రాండ్ తోనే ఫార్చ్యూన్ 500 కంపెనీలతో చర్చలు జరిపా - తెలుగువాడి ఆత్మగౌరవం ఎన్టీఆర్... ఆయన ఆశయాలతో ముందుకెళ్తాం
- రెడ్ బుక్ 3వ చాప్టర్ త్వరలో ఓపెన్... తప్పుచేసిన వారిని వదిలేది లేదు - ఏపిలో పెట్టుబడులు పెట్టండి... మీకు అండగా నిలచే బాధ్యత నాది
- అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సభలో మంత్రి నారా లోకేష్ పిలుపు



**అట్లాంటా (యుఎస్ఎ):** ఈరోజు ప్రపంచమంతా ఎపివైపు చూస్తున్నారంటే అందుకు కారణం సిబిఎన్. ఐటి మంత్రిగా టాటా చైర్మన్ చంద్రశేఖరన్ తో కేవలం 90 నిమిషాలు చర్చించి టిసిఎస్ తేగలిగానంటే దానికి కారణం సిబిఎన్. ఒక్క మెయిల్ తో సత్యనాదెళ్ల అపాయింట్ మెంట్ ఇచ్చారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యాన అట్లాంటా సమీపంలోని కుమ్మింగ్ లో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి పూలవర్షం కురిపించి ఎన్ఆర్ఐ టిడిపి కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. జోహార్ అన్న ఎన్ టి ఆర్ అంటూ నినాదాలు చేశారు. తర్వాత జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వారంరోజుల అమెరికా పర్యటనలో నేను ఏ దిగ్గజ కంపెనీ వద్దకు వెళ్లినా సిబిఎన్ పేరు చెప్పగానే రెడ్ కార్పెట్ తో వెల్కమ్ చెప్పారు. అదీ ఈరోజు మనకున్నసిబిఎన్ బ్రాండ్ ఇమేజ్. ఆ బ్రాండ్ తోనే నేను ఫార్చ్యూన్ 500 కంపెనీలకు వెళ్లి పెట్టుబడులు పెట్టాలని కోరాను. ఎపిలో ఎటువంటి సంస్కరణలు తెస్తామోనని ఈరోజు దేశమంతా ఆసక్తిగా మనవైపు చూస్తున్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం ఈరోజు తెలుగు వారు తలెత్తుకొని తిరుగుతున్నారు అంటే దానికి కారణం అన్న ఎన్టీఆర్. పార్టీని స్థాపించిన 9నెలల్లో అధికారంలోకి తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరు ఎన్టీఆర్. తెలుగువారి ఆత్మగౌరవం పేరు చెబితే గుర్తుకువచ్చేది విశ్వ విఖ్యాత స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఏ ఆశయం కోసం పార్టీని స్థాపించారో ఆ ఆశయాలతోనే పార్టీని ముందుకు తీసుకెళ్తాం. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తలు టిడిపికే సొంతం. గత ప్రభుత్వంలో చేయనితప్పుకు బాబుగారిని జైలులో బంధించారు. ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగువారంతా... ఎన్ఆర్ఐలతో సహా రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్నిచ్చింది. ఇటువంటి రాజకీయాలు మనకు అవసరమా అని బ్రాహ్మణి ప్రశ్నించింది. హైదరాబాద్ లో గ్రాటిట్యూడ్ సభ కు 45వేలమంది హాజరు కావడం చూశాక, బ్రాహ్మణి మళ్లీ ఆ విషయం గురించి మాట్లాడలేదు. ప్రజలు ఇచ్చిన మద్ధతుతో సైకోతో పోరాడేందుకు మాకు కొండంత బలాన్నిచ్చింది. మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్ వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రాన్ని ప్రమోట్ చెయ్యడానికి అవిశ్రాంతంగా ఇన్వెస్టర్స్ ని కలిసాను. కానీ ఈ రోజు మిమ్మల్ని చూసిన తరువాత నాకు కిక్ వచ్చింది. అందరూ మిమ్మల్ని ఎన్.ఆర్.ఐ లు అంటారు, కానీ నేను మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని ఎం.ఆర్.ఐ లు అనే అనుకుంటా. ఎం.ఆర్.ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీ జోష్, ఎనర్జీ చూస్తుంటే నేను అట్లాంటాలో ఉన్నానా, అమలాపురంలో ఉన్నానా అనే డౌట్ వస్తోంది. మీరు దేశాన్ని, రాష్ట్రాన్న ప్రేమిస్తారు. అమెరికా లో ఉన్నా మీ మనసంతా రాష్ట్రం వైపే ఉంటుంది. రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందాలి అని కోరుకుంటారు. అందుకే మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సంపాదించిన రూపాయిలో 10పైసలు సొంతగడ్డకు ఖర్చుపెడుతున్నారు. ఇటీవల ఎన్నికల సమయంలో 2లక్షలు ఖర్చుపెట్టి టిక్కెట్ కొనుక్కొని వచ్చి మరీ ఓటేశారు. కొందరు ఏడాదిపాటు ఎపిలోనే ఉండి సేవలందించారు. చరిత్రలో ఎప్పుడూ రానివిధంగా ఈసారి కూటమి అభ్యర్థులకు మెజారిటీలు వచ్చాయి. 92శాతం సీట్లు ఇచ్చారు. మంగళగిరి ప్రజలు నన్ను 91వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించారు. రాష్ట్ర ప్రజలంతా సైకోని తరిమికొట్టాలని కంకణం కట్టుకోవడం ఇంతటి ఘనవిజయం సాధ్యమైంది. ఎన్నికల్లో 175కి 175 అన్నవారి ముఖాలు మాడిమసైపోయాయి. ప్రపంచంలో ఉన్న తెలువారందరిదీ ఈ గెలుపు. ఎన్ఆర్ఐలు కూడా సైకో బాధితులే అయిదేళ్లలో రాష్ట్రం నాశనమైనంది. ఎన్ఆర్ఐలు సైకో బాధితులే. కాలిఫోర్నియాలో ఒక వ్యక్తి 500 కోట్లు అమరావతిలో పెట్టుబడి పెట్టారు. వైసిపి వచ్చాక విజిలెన్స్ వాళ్లను పంపి ఇబ్బందులు పెట్టారు. అడుగడుగునా అవమానించారు, అయినా ఆయన ధైర్యంగా నిలబడ్డారు. నేనుకూడా గత ప్రభుత్వంలో బాధితుడ్నే. నేను యువగళం పాదయాత్ర చేస్తుంటే జిఓ1 తెచ్చి అడ్డుకోవాలని చూశారు. ఆ జిఓను మడతపెట్టి జేబులో పెట్టుకోమని చెప్పాను. పాదయాత్రలో మాట్లాడుతుంటే నా స్టూల్, మైక్ లాగేశారు. అడుగడుగునా ఇబ్బంది పెట్టారు. ఆ సమయంలో నాకు అండగా నిలచింది టిడిపి కార్యకర్తలు. ఆరోజే ఎర్ర బుక్కు గురించి చెప్పా. ఇప్పుడు జగన్ గుడ్ బుక్ తెరుస్తాడంట, నోట్ బుక్ చదవడమే రాదు, గుడ్ బుక్ లో ఏం రాస్తారు? గత అయిదేళ్ల అరాచక పాలనలో పెట్టుబడులు పొరుగురాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఇప్పుడు పెట్టుబడులు తెచ్చే బాధ్యత కూడా నాపైఉంది. వారికి సినిమా చూపించే బాధ్యత నాది రెడ్ బుక్ లో ఒక చాప్టర్ అయిపోయింది, రెండోది ఓపెన్ అయింది, మూడో చాప్టర్ గురించి రాము, వెంకట్రావుని అడగండి. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు త్వరలో మూడో చాప్టర్ తెరవబోతున్నా. ఎన్నికల్లో ప్రజలే వారి కుర్చీలు మడతపెట్టారు. బాబు గారు తలుచుకుంటే వాళ్లను లోపల వేయడం 2నిమిషాల పని. చేయని తప్పుకు 53రోజులు జైలుశిక్ష అనుభవించిన ఆయనకు బాధ ఉండదా? ప్రజలు మనకు అఖండ విజయాన్ని ఇచ్చినందుకు హుందాతనంగా, గౌరవంగా ఉండి ప్రజల కోసం పనిచేయాలి. గాడితప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టాల్సిన గురుతర బాధ్యత మాపై ఉంది. పద్ధతి ప్రకారం రెడ్ బుక్ అమలుచేస్తాం. నేను తగ్గేదే లేదు, పార్టీ కేడర్ ను ఇబ్బంది పెట్టిన వారికి సినిమా చూపే బాధ్యత లోకేష్ ది. మేం కూడా మనుషులమే. విశాలమైన వ్యవస్థలో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి, అంతమాత్రాన అలిగి పడుకోవద్దు. మా దృష్టికి తెస్తే సరిచేసుకుంటాం. మీకు ఉన్న సమస్యలు కొన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తా. ప్రతి తెలుగువాడు పారిశ్రామికవేత్త కావాలి తెలుగువారు ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదగాలన్నది బాబుగారి ఆశయం.

ఎపిఎన్ఆర్ టి ద్వారా ఆదాయాన్ని పెంచేందుకు స్కిల్ శిక్షణ ఇస్తాం. ప్రతి తెలుగువాడు ఎంటర్ ప్రెన్యూర్ కావాలి.. అమెరికా ఎక్కువ తలసరి ఆదాయం తెలుగువారిదే. ఎన్ఆర్ఐలు ఎపిలో పెట్టుబడి పెట్టండి, మీకు అండగా నిలచే బాధ్యత నాది. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు సంస్కరణలు తేవాల్సి ఉంది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తాం. ఇచ్చిన మాట ప్రకారం యువతకు ఉద్యోగాలిస్తేనే మనం మళ్లీ ప్రజాక్షేత్రంలో నిలబడతాం.

ఇందుకు ఎన్ఆర్ఐలు తమ వంతు సహకారం అందించాలి. వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి సైకోకి ఐదేళ్లు పట్టింది. చంద్రబాబు మూడు వేల పెన్షన్ ను ఒకే ఒక్క సంతకంతో నాలుగు వేలు చేసారు. వైసిపి హయాంలో ఒక్క డిఎస్సీ వెయ్యలేదు. మనం 16,500 పోస్టులతో మెగా డిఎస్సి నిర్వహిస్తున్నాం. సంక్షేమానికి పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ. దీపావళి సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు గ్యాస్ సీలిండర్ ఉచితంగా ఇస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని మనం నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి లోకేష్ చెప్పారు.

# యుగంతమా..

మరో రెండు నెలల్లో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకబోతున్నామని ప్రపంచమంతా ఎదురుచూస్తుంటే.. రాబోయే ఏడాది భయంకరంగా ఉండబోతుందని జోస్యాలు చెబుతున్నాయ్. ఇవి, అలాంటి ఇలాంటి జోస్యాలు కాదు. ప్రపంచానికి జోస్యం పవరేంటో చెప్పిన బాబా వంగా, నోస్ట్రడమస్ ఊహించిన విషయాలు. ఖండాలను మసిచేసే యుద్ధాలు, భూమిని ముంచేసే ప్రకృతి విలయం, ఏలియన్స్‌తో సంబంధం, కొత్త శక్తిని కనుక్కోవడం.. ఇలా, 2025 సంవత్సరం మానవ చరిత్రలో సంచలన మార్పులను చూస్తుందట! యుగాంతానికి 2025 ఎంట్రీ పాయింట్ అవుతుందట50 ఏళ్ల క్రితమే భవిష్యత్తును ఊహించిన బాబా వంగ.. 450 ఏళ్లకు ముందే ప్రపంచ గమనాన్ని రాసిన నోస్ట్రడమస్.. ఇద్దరి కాలాలు వేరు, ఇద్దరు చెప్పిన అంచనాలూ వేరే? అయితే, 2025 గురించి మాత్రం ఈ ఇద్దరూ ఒకే విధంగా ఊహించారు. రాబోయే విలయం గురించి దాదాపు ఒకే అభిప్రాయాలు వెల్లడించారు. ఇదే ఇప్పుడు ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తోంది. “ఇలాంటి జోస్యాలు మాములేలే” అని కొట్టిపారేయడానికి వీలు లేకుండా.. గతంలో వీళ్లు చెప్పిన చాలా విషయాలు కళ్లముందు నిజమై కనిపించాయి. అందుకే, వీళ్ల అంచనాలు కొత్త భయాలకు కారణం అవుతోంది. 2025 ఘోర కలిని చూపిస్తుందనే కంగారు పుడుతోంది. మానవులతో గ్రహాంతరవాసుల పరిచయం నుండి రష్యా అధ్యక్షుడి పుతిన్ ప్రపంచాన్ని ఏలతాడనీ.. మనిషి రహస్యమైన ఒక కొత్త ఎనర్జీని కనిపెడతాడని ఇందులో ఉన్నాయి. భారీ షాక్ ఇచ్చే విషయం ఏంటంటే.. బాబా వంగ, నోస్ట్రాడమస్.. ఇద్దరి ఊహల ప్రకారం, 2025లో యూరప్‌లో భయంకరైన యుద్ధం జరుగుతుంది. ఇది చాలా విధ్వంసానికి కారణం అవుతుందని ఈ జోస్యులు అంచనా వేశారు.బాబా వంగ బతికున్న కాలంలో రచయిత వాలెంటిన్ సిడోరోవ్‌కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పుతిన్ ‘కీర్తి’ గురించి చెప్పింది. అతన్ని తాకడం ఎవరి వల్లా కాదని చెప్పింది. ఆమే మాటల్లోనే వింటే.. ‘అన్నీ మంచులాగా కరిగిపోతాయి, ఒక్కటి మాత్రమే ఎవ్వరూ తాకలేరు– అది వ్లాదిమిర్ కీర్తి. రష్యా కీర్తి. అన్నింటినీ రష్యా తన మార్గం నుండి అడ్డు తొలగిస్తుంది. అది ఒక్కటే నిలబడుతుంది. చివరికి, ప్రపంచానికి ప్రభువు అవుతుంది’. ఇదీ, బాబా వంగ చెప్పిన జోస్యం. దీన్ని బట్టి, పుతిన్ నాయకత్వంలో రష్యా.. భవిష్యత్తులో ఎన్ని సవాళ్లు ఎదుర్కున్నప్పటికీ? ప్రపంచ ఆధిపత్య శక్తిగా అవతరిస్తుందని అనుమానం వస్తుంది. అలాగే, ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై నోస్ట్రడమస్ అంచనా ప్రకారం.. ఈ రెండు దేశాల మధ్య ఈ యుద్ధం ముగిసి, రెండో సారి యుద్ధం జరుగుతుందనీ.. 2025లో జరిగే ఈ యుద్ధం అత్యంత భయంకరంగా ఉంటుందని అంచనా వేశాడు. వీళ్లద్దరూ చెప్పిన జోస్యంలో నిజం ఎంతనేది అటుంచితే.. ప్రస్తుతం, అమెరికా, రష్యాల మధ్య ఆధిపత్య పోరు పీక్స్‌లో ఉంది. సెప్టెంబర్ 12న పుతిన్ చేసిన ప్రకటన ప్రకారం, పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఇచ్చిన ఆయుధాలు రష్యా లోపల ప్రయోగిస్తే అది భయానక యుద్ధానికి దారి తీస్తుందని చెప్పారు. దానికి నాటో దేశాలు, అమెరికా, యూరప్ కంట్రీలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గట్టి వార్నింగ్ ఇచ్చారు.ఇక, ఐరోపాలో యుద్ధం గురించి బాబా వంగ అంచనాతో పాటు, 2043 నాటికి యూరప్ ముస్లింల పాలనలోకి వస్తుందని.. 2076 నాటికి ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం తిరిగి వస్తుందని అంచనా వేశారు. అంటే, కమ్యూనిస్ట్ కంట్రీలుగా ఉన్న రష్యా, చైనాలు ప్రపంచాన్ని ఏలతాయనే అనుమానాలకు ఇది బలం చేకూరుస్తుంది. బాబా వంగ, 2025లో ఐరోపాలో క్రూరమైన యుద్ధాలు జరుగుతాయని హెచ్చరించింది. ఇదే విషయాన్ని, నోస్ట్రడమస్‌గా పాపులర్ అయిన, 16వ శతాబ్దానికి చెందిన మిచెల్ డి నోస్ట్రెడామ్ కూడా చెప్పాడు. ఐరోపా భూభాగాలు క్రూరమైన యుద్ధాల్లో పాల్గొంటాయని హెచ్చరించాడు. ఇది భారీ విధ్వంసం, భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలిగిస్తుందని అంచనా వేశాడు. అయితే, పుతిన్ ప్రారంభించిన ఉక్రెయిన్ యుద్ధం ఈ అంచనాలను నిజం చేస్తున్నట్లు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక, నోస్ట్రడమస్ చెప్పిన విషయాల్లో.. “పురాతన ప్లేగు శత్రువుల కంటే ఘోరంగా నష్టాన్ని కలిగిస్తుందని” కూడా చెప్పాడు. ఇది బ్రెజిల్‌లో అగ్రిపర్వతాల బూడిత, భారీ వరదలతో సహా ఇతర విపత్తులను సూచిస్తుంది. అలాగే, 2043 నాటికి యూరప్ ముస్లీంల వశం అవుతుందనే ఊహకు, బలం చేకూరుస్తూ.. ఇరాన్‌తో పాటు ఇస్లామిక్ దేశాలు మిడిల్ ఈస్ట్ యుద్ధంలో భాగంగా యూరప్‌కు వార్నింగ్‌లు ఇస్తూనే ఉన్నాయి.బాబా వంగ ప్రవచనాల ప్రకారం, 2025లో భూమి పైకి గ్రహాంతర జీవులు రాబోతున్నారట. ఇది, ప్రపంచంలో కొత్త యుగానికి దారి తీస్తుందనీ? ఈ గ్రహాంతరవాసులు తమ ఉనికిని మానవాళికి తెలియజేస్తారని బాబా వంగ అంచనా వేసింది. ఇది, విశ్వంలో మనిషి స్థానాన్ని పూర్తిగా మారుస్తుందని చెప్పింది. అయితే, గ్రహాంతర జీవులతో మానవుల మొదటి ఎన్‌కౌంటర్ చాలా విచిత్రమైన పరిస్థితులలో జరుగుతుందని తెలిపింది. టెలీపతిలో ఇదొక పెద్ద పురోగతికి కారణం అవుతుందని అంచనా వేసింది. ఈ దశ మైండ్–టు–మైండ్ కమ్యూనియేషన్ టెక్నిక్‌ను పరిపూర్ణం చేసే అవకాశం ఉంది. గ్రహాంతర వాసులు ఏ ఉద్దేశాలతో భూమి పైకి వచ్చినప్పటకీ? 2025లో వారి రాక చరిత్రలో కీలక ఘట్టం అవుతుంది. ఇది మనిషి జాతులపై ఉన్న అభిప్రాయాలను మారుస్తుంది. విశ్వాన్ని మనిషి అర్థం చేసుకున్నదాని కంటే భిన్నంగా తర్వాతి పరిణామాలు కళ్లు తెరిపిస్తాయని ఈ అంచనాల ద్వారా అర్థమవుతుంది. నిజానికి, గ్రహాంతర జీవులను ఎదుర్కొనే ఈ అవకాశం చాలా కాలంగా మనిషి ఎదురు చూస్తోంది. ఇది అంతర్జాతీయంగా ఎప్పుడూ చర్చల్లో నానుతూనే ఉంది. ఈ దశలో, బాబా వంగ అంచనా ఖచ్చితమైనదని రుజువు చేయడానికి ఇప్పటికే చాలా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.బాబా వంగ చెప్పిన గ్రహాంతరవాసుల అంచనాకు బలం చేకూరుస్తూ.. “లివింగ్ నోస్ట్రాడమస్”గా పేరున్న 37 ఏళ్ల, అథోస్ సలోమ్ కూడా ఇదే విషయాన్ని డైలీ స్టార్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు. 2028లో మానవులు తమ మధ్య జీవిస్తున్న గ్రహాంతర జీవుల ఉనికిని గుర్తిస్తారని చెప్పాడు. దీనికి తగ్గట్లే? ఆధునిక ప్రపంచంలో ప్రస్తుతం జరుగుతున్న శాస్త్రవేత్తల పరిశోధనలు ఈ అంచనాలకు దగ్గరగా కనిపిస్తున్నాయి. ఇక, 2025వ సంవత్సరంలో గ్రహాంతర జీవుల రాకను మించిన విషయాన్ని కూడా బాబా వంగ వెల్లడించింది. ప్రకృతిపై మన ప్రస్తుత అవగాహనను సవాలు చేసే విధంగా, ఇప్పటి వరకూ మనిషికి తెలియకుండా రహస్యంగా కప్పబడి ఉన్న ఒక కొత్త ఎనర్జీ సోర్స్‌ను మనుషులు కనుక్కుంటారని చెప్పింది. ఈ శక్తి చాలా స్వచ్ఛమైనదనీ.. దీనికి అంతం ఉండదని తెలిపింది. అయితే, ఈ ఎనర్జీని కొందరు దైవిక అంశంతో ముడిపెడుతుండగా? ఇది శాస్త్రీయంగా కనిపెట్టే మరో అద్భుతమని కొందరు నమ్ముతున్నారు. ఇంకొందరు, ఇది భూమి కంటే చాలా అభివృద్ధి చెందిన గ్రహాంతర నాగరికత నుండి భూమికి అందుతుందనీ? సాంకేతిక పురోగతితో ఇది సాధ్యమవుతుందని అంటున్నారు.

# ఘనంగా సదర్ ఉత్సవాలు పాల్గొన్న ఈటెల, అందెల

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని పెద్ద అంబర్పేట్ లో శ్రీ కృష్ణ యాదవ్ యువజన సంఘం ఆధ్వర్యంలో యాదవుల సంస్కృతి సాంప్రదాయంలో భాగంగా జరుపుకునే సదరు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

ఈ సదర్ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ సి పాల్గొన్నారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ యాదవ సోదరులకు సదర్ మరియు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దున్న రాజుల విన్యాసాలు, యువకుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి, బీజేవైఎం నాయకులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సేఫ్ జోన్ కోసం విడుదల రజనీ పాట్లు



**గుంటూరు :** వైసీపీని వీడే ఆలోచనలో ఆ మాజీ మంత్రి. ఈ మధ్య జంప్ అయిన నేతలతో లాభియింగ్.. ఎంట్రీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వని ఆ పార్టీ అధినేత. బాబు గారి శిష్యురాలిని అని చెప్పుకున్నారు. ఆయన నాటిన మొక్కను అని గర్వంగా గర్జించారు. తర్వాత జగనన్న ఆదరించిన ఆడపడుచునని సంబరపడిపోయారు. ఐదేళ్లు అధికార పార్టీలో వెలిగిపోయి బీసీ మహిళ నేతగా, మంత్రిగా పార్టీలో ప్రభుత్వంలో ప్రాధాన్యం దక్కించుకుని తన దారి తాను వెతుక్కుంటున్నారట ఆ మాజీ మంత్రి. తగిన గుర్తింపు ఇచ్చిన జగన్‌కు పార్టీకి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారట. జనసేనలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారట మాజీ మంత్రి చిలకలూరు మాజీ ఎమ్మెల్యే విడుదల రజని.ఇప్పుడు ఫ్యాన్ పార్టీ కంటే అధికార పార్టీలో ఉండడమే బెటర్ అని అనుకుంటున్నారట. అందుకే జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారట. వైసీపీ అధికారం కోల్పోయినప్పటి నుంచి పార్టీ మారాలని ప్రయత్నాలు బిజీగా ఉన్నారట. విడుదల రజిని అందుకు ఇన్నాళ్లు పరిస్థితులు అనుకూలించకపోవడంతో ఆమె ప్రయత్నాలు వర్కౌట్ కాలేదని తెలుస్తోంది.మొదట్లో విడుదల రజిని బీజేపీలోకి వెళ్తారు అని ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆమె జనసేన గూటికి చేరేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారని అంటున్నారు. అయితే, ఈ మధ్య బాలినేని శ్రీనివాస్ రెడ్డి జనసేనలో చేరడంతో విడుదల రజిని జంపింగ్ ఆశలు మళ్లీ చిగురించాయని తెలుస్తోంది. ఆయన ద్వారా జనసేన కండువా కప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారట. అయితే బాలినేని వైసీపీని వీడెందుకు ముందు విడుదల రజిని ఆయనతో సమావేశమయ్యారు.పార్టీ వీడియోద్దని కోరినట్లు ప్రచారం జరిగింది. అయితే, బాలినేని పార్టీ వీడుతారని విడుదల రజినీకి ముందే తెలుసని ఆయనతో పాటే జంప్ కావాలని భావించారని విడుదల రజనిని జాయిన్ చేసుకునేందుకు పవన్ సిద్ధంగా లేరని అంటున్నారు. బాలినేని చేరికకే అన్ని ఆలోచించారని చర్చ ఉంది. అందుకే విడుదల రజిని జాయిన్ చేసుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదని ఈ ప్రచారం జరుగుతోంది. అయినా జనసేనాని ఒప్పించేందుకు పెద్ద ప్రయత్నాలు చేస్తున్నారట విడుదల రజిని.గత ఎన్నికల్లో గుంటూరు నుంచి పోటీ చేసి ఓడిపోవడంతో పాటు రాజకీయ పరిస్థితులు అవినీతి ఆరోపణలతో జంపింగ్ సరైన నిర్ణయం అని భావిస్తున్నారట విడుదల రజిని. రజిని విషయంలో పవన్ అంత పాజిటివ్‌గా లేనట్లు చెప్తున్నారు జనసేన నేతలు. క్లీన్ ఇమేజ్ ఉన్న నేతలనే చేర్చుకుంటామని అంటున్నారట. రజనీపై ఉన్న అవినీతి ఆరోపణలు వివాదాలతో ఆమెను చేర్చుకోవడంపై అంతగా ఆసక్తి చూపడం లేదని అంటున్నారుసైబరాబాద్‌లో నాటిన మొక్కను సార్ అంటూ ఏపీ పాలిటిక్స్‌లో అడుగుపెట్టిన విడుదల రజిని వైసీపీలో చేరాక ఎమ్మెల్యేగా మంత్రిగా గుర్తింపు తెచ్చుకున్నారు. టీడీపీలో ఉండగా చంద్రబాబును పొగడ్తలతో ముంచేత్తిన రజిని వైసీపీలో కూడా జగన్‌పై అంతే స్థాయిలో వీరవిధేయత చాటుకునేవారు. ఈ క్రమంలో రెండున్నరేళ్లపాటు మంత్రిగా పనిచేసే అదృష్టాన్ని దక్కించుకున్నారు. గెలిచిన తొలిసారి మంత్రి అయిన రజిని ఎంత గుర్తింపు తెచ్చుకున్నారో అంతకుమించిన వివాదాల్లో చిక్కుకున్నారు.అవినీతి ఆరోపణలపై పోలీసు కేసులు నమోదు కావడంతో జనసేనలోకి జంప్ సేఫ్ జోన్ లోకి వెళ్లే ప్లాన్ చేస్తున్నారట. చిలకలూరిపేటలో జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు చెందిన రైతుల నుంచి కోటి 16 లక్షల రూపాయలను కమిషన్ గా తీసుకున్నారని విడుదల రజినీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ భాగోతం బయటపడగానే సర్దుకున్న మాజీ మంత్రి రైతులకు ఆ మొత్తం తిరిగి ఇచ్చేసారని చెబుతున్నారు. దీంతో పోలీసు కేసు నుంచి తప్పించుకున్నారు రజిని.ఎన్నికల ముందు చిలకలూరిపేట టికెట్ ఇప్పిస్తాను అని అప్పటి వైసీపీ ఇన్చార్జి మల్లుల రాజేష్ నాయుడు నుంచి దాదాపు 6 కోట్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. రాజేష్ కు కొంత మొత్తం తిరిగి ఇచ్చిన ఇంకా డబ్బు రాకపోవడంతో ఆయన చర్యలకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. రాజేష్ నాయుడు ఓవైపు వెంటాడుతూ ఉండగా మరో వైపు చిలకలూరిపేట స్టోన్ క్రషర్ల యజమానులు కొందరు మాజీ మంత్రి విడుదలపై ఏసీబీకి ఫిర్యాదు చేశారు. తమ క్రషర్లు నడపాలంటే ఐదు కోట్లు తనకు ఇవ్వాలని రజిని డిమాండ్ చేశారని లేదంటే 50 కోట్ల జరిమానా విధించేలా విజిలెన్స్ కేసులు నమోదు చేయిస్తానని బెదిరించాలని ఆరోపించారు.దీంతో ఈ కేసులో రజనీపై చర్యలకు రంగం సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో ఉండగా హల్చల్ చేసిన మాజీ మంత్రి విడుదల రజిని అవినీతి వ్యవహారాలతో డిఫెన్స్ లో పడిపోయారట. కేసులు అవినీతి ఆరోపణలు చుట్టుముట్టడంతో జంపింగ్ ఏ సరైన మార్గం అనుకుంటున్నారట. విడుదల రజిని ఎన్నాళ్ళని సైలెంట్‌గా ఉంటాం. జనసేన గూటికి చేరి సేఫ్ జోన్ లో ఉంటే ప్రశాంతతైన దక్కుతుందని అనుకుంటున్నారట మాజీ మంత్రివర్యులు.

# కవితకు జాగృతి చిక్కు...

**హైదరాబాద్ :** : భారత్ జాగృతి బతుకమ్మ పండుగ నేపథ్యంలో ఏర్పడి.. తర్వాత కాలంలో ఉద్యమం దిశగా సాగిన వ్యవస్థ. కేసీఆర్ కుమార్తె కవిత ఆధ్వర్యంలో ఆరంభంలో బాగానే నడిచినా.. క్రమేపీ జాగృతి కార్యకలాపాల వేగం తగ్గిందనే చెప్పాలి. ఢిల్లీ లిక్కర్ కేసులో.. కవిత పేరు చేర్చిన నాటి నుంచి తెలంగాణలో ఈ మాటే దాదాపు కనుమరుగు అయ్యిందనే ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం జాగృతి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందట.భారతీయ రాష్ట్ర సమితి అనుబంధ సంస్థగా పేరు తెచ్చుకున్న భారత్ జాగృతిని కేసీఆర్ కుమార్తె కవిత ప్రారంభించారు. తెలంగాణ ప్రాంతానికి అత్యంత కీలకమైన బతుకమ్మ పండుగ నిర్వహణ కోసం ప్రారంభమైన జాగృతి.. తర్వాత కాలంలో అనేక సభలూ.. సమావేశాలు నిర్వహించింది. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కవిత ఉండి.. అన్నీ తానై నడిపించారు. ఇక్కడవరకూ ఓకే.. కానీ.. ఇటీవల కాలంలో ఆమె జైలుపాలు కావటంతో.. జాగృతి భవితవ్యం ఏంటని చర్చ జోరుగా సాగిందట.భారత్ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత? రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ జాగృతి కమిటీలను మార్చి 10న రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని ఆమె ప్రకటించారు కూడా. జాగృతి కమిటీలు రద్దు చేసి.. సుమారు ఏడు నెలలు దాటినా? నూతన కమిటీలపై ఆమె దృష్టి సారించడం లేదనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టైన కవిత.. చాలాకాలం జైలు జీవితాన్ని గడిపారు. ఒకానొక సమయంలో ఆమెకు బెయిల్ కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఓ వైపు తెలంగాణలో అధికారం కోల్పోవటం, మరోవైపు కుమార్తె జైలు పాలవటంతో కేసీఆర్.. ఉక్కిరిబిక్కిరి అయ్యారు.దేశరాజకీయాల్లోనూ చక్రం తిప్పుతానని శపథం చేసిన కేసీఆర్? ప్రస్తుతం ఫామ్‌హౌస్‌కే పరిమితం అయ్యారు. ఈ నేపథ్యంలో కొత్త కమిటీల మాటెలా ఉన్నా.. జాగృతి ఉంటుందా లేదా అనే అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. 2006 ఆగస్టులో భారత్ జాగృతిని కవిత ఏర్పాటు చేశారు. తర్వాత ఏడాది అంటే 2007 నవంబర్ నుంచి జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమ్యాయి. బతుకమ్మ పండుగను అన్ని తామై జాగృతి సభ్యులు ముందుండి నడిపించారనే వాదన ఉంది.2014లో ః‌ఖీూ అధికారంలోకి వచ్చిన తరువాత పదేళ్లపాటు తిరుగులేని ఆధిపత్యాన్ని? జాగృతి కొనసాగించింది. జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కమిటీలను పెద్ద ఎత్తున్న ఏర్పాటు చేసి తమ పరిధిని పెంచుకోవటంపై కవిత దృష్టి సారించారు. ఏమైందో? ఏమో?.ః‌ఖీూ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత జాగృతి కమిటీలు రద్దు చేశారు కవిత. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్‌పై విడుదల అయిన కవిత.. జాగృతి నూతన కమిటీలపైన దృష్టి సారిస్తారని అందరూ భావించారు. తీరా చూస్తే.. ఆమె పూర్తిస్థాయి విశ్రాంతికే పరిమితం అయ్యారట. నూతన కమిటీల ఊసే లేకపోవటంతో.. జాగృతి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. జాగృతి కమిటీల్లో ఉన్నవారు.. ఎటూ తేల్చుకోలేక పోతున్నారట. కమిటీలు రద్దు అయ్యి నెలలు గడుస్తున్నా.. నూతన కమిటీలపై దృష్టి పెట్టకపోవడం, ఎవరికీ ఆమె అందుబాటులోకి రాకపోవడంపై.. గతంలో జాగృతి కమిటీలో ఉన్నవారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారట. భారత్ జాగృతి.. నూతన కమిటీలను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని చర్చ.. తెలంగాణ వ్యాప్తంగా సాగుతోందట. గతంలో యాక్టివ్‌గా ఉండి అన్నీ తానై నడిపించిన కవిత.. కేసులో ఇరుక్కోవటంతో సమయం లేక ఆ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారట. ఆమె బయటకు వచ్చాక.. మళ్లీ భారత్ జాగృతిపై దృష్టి సారిస్తారని అంతా భావించారు. కానీ.. కవిత మాత్రం తాను విశ్రాంతి తీసుకుంటానని ప్రకటించటంతో ఓ రకంగా జాగృతి సభ్యులు తీవ్ర నిరాశ వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నవంబర్ నెలలో జాగృతి కార్యకలాపాలపై దృష్టి సారిస్తారనే వార్తలూ వినిపిస్తున్నాయి. పార్టీ అధికారం కోల్పోయింది కాబట్టి.. నూతన కమిటీల ఏర్పాటులో జాప్యం జరుగుతుందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఉద్యమ సమయంలో ఏర్పాటు చేశారు కాబట్టి.. అధికారం కోల్పోగానే ఎలా రద్దు చేస్తారని.. అందులోని సభ్యులే చర్చించుకుంటున్నారట. అసలు జాగృతి కమిటీలు రద్దు ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందని పొలిటికల్ సర్కిల్లో టాక్ వినిపిస్తుంది.మరోవైపు.. జాగృతి రన్ అవుతున్న సమయంలోనే పెద్ద మొత్తంలో జాగృతి ఫండ్ వసూల్ చేశారని ఆరోపణలున్నాయి. అంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి వాటిని ఎటువైపు మళ్లించారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయట. కమిటీల ఏర్పాటు మాటెలా ఉన్నా.. వసూలైన ఎమౌంట్‌కు లెక్కాపత్రాల సంగతేంటని కొందరు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్‌పై విడుదలైన కవిత? కొన్ని రోజుల నుంచి పూర్తి స్థాయి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆమె దీపావళి పండుగ తర్వాత యాక్టివ్ అవుతారని ఆమె వర్గీయులు చెబుతున్నారట. కొత్త కమిటీల ఏర్పాటుతో పాటు పాత ఫండింగ్ విషయంలో తలెత్తిన ప్రశ్నలకు కవిత ఏ విధంగా సమాధానం చెబుతారో చూడాలి.

# వల్లభనేని వంశీ మాయం



**విజయవాడ :** వల్లభనేని వంశీ. ఏపీ రాజకీయాల్లో కాంట్రవర్సీ లీడర్లలో ఒకరుగా పేరు. తెలుగుదేశం పార్టీలో గెలిచి.. తర్వాత జగన్ సైడ్‌కు చేరిన వంశీ.. అప్పట్లో హాట్‌టాపిక్‌గానే మారారు. మాట్లాడే మాట.. తనదైన హావభావాలతో ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. టీవీ డిబేట్లలోనూ ఇతర పార్టీ నేతలపై విరుచుకుపడేవారు. అదంతా గతం. ఎన్నికల్లో కూటమి సర్కారు విజయం సాధించాక సదరు నేత బయటకు రావాలంటేనే భయపడుతున్నారట. సొంత నియోజకవర్గానికి ఇప్పటికే దూరమైన వంశీ.. అప్పుడప్పుడూ జరిగే కార్యక్రమాల్లోనూ పాల్గొనేందుకు ఇబ్బంది పడుతున్నారనే టాక్ నడుస్తోంది. తాజాగా వంశీ చేసిన పనికి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారట. ఓ కేసులో హాజరయ్యేందుకు కోర్టుకు వచ్చిన వంశీ.. తన అనుచరులు కొందరితో న్యాయవాదుల వేషం వేయించి రక్షణగా నియమించుకున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన.. ప్రస్తుతం హాట్ టాపిక్ అయ్యింది. ఒకే కేసులో నిందితులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, గూడవల్లి నరసయ్య.. ఓ కేసు విషయంలో విజయవాడ కోర్టుకు హాజరయ్యారు. కేసు నమోదు చేసిన సమయంలో ఒకే పార్టీలో ఉన్న వంశీ, నరసయ్య ప్రస్తుతం ప్రత్యర్థులుగా ఉన్నారు. ఇరుపక్షాలు దాడులకు తెగబడతారన్న ఉద్దేశంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారట. తనపై ప్రత్యర్థులు దాడి చేస్తారన్న భయంతో వంశీ.. తన ఏర్పాట్లు తాను చేసుకున్నారట. తనకు రక్షణగా ఉన్న బౌన్సర్లు, అనుచరులను కోర్టు ప్రాంగణంలోకి అనుమతించరని భావించిన మాజీ ఎమ్మెల్యే.. కొత్త ఎత్తుతో అందర్నీ బురిడీ కొట్టించారనే వార్తలు గుప్పుమంటున్నాయి. ఇంతకీ.. వంశీ చేసిన పనేంటి అనేగా మీ డౌట్. వైసీపీ నాయకులను లాయర్ల అవతారం ఎత్తించి రక్షణగా తెచ్చుకున్నారట. గన్నవరం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నేతలు.. నల్లకోటు, తెల్ల టై ధరించి ప్లీడర్లు మాదిరి కోర్టు ప్రాంగణంలోకి ప్రవేశించారు. వీరిలో రామవరప్పాడు గ్రామ వైసీపీ అధ్యక్షుడు సమ్మెట సాంబయ్య కూడా ఉన్నారట. కేవలం పదోతరగతి చదివిన సాంబయ్య.. వంశీ కోసం లాయర్‌గా మారిపోయారని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. వేషాలు వేసే వరకూ అలా ఉంచితే.. లాయర్ డ్రెస్ బాగుంది కదా అని ఫొటో తీసుకుని ఫేస్‌బుక్‌లో పోస్టు చేసుకోవడంతో గుట్టురట్టు అయ్యిందట. ఇదే అంశంపై టీడీపీ నేతలు ఆరాతీసి.. కోర్టు ప్రాంగణంలో తీసిన ఫొటోలు, వీడియోలను పరిశీలించారట. పలువురు వైసీపీ నాయకులు సాంబయ్య తరహాలోనే నల్లకోట్లతో కనిపించడంతో ఏం జరుగుతుందని ప్రశ్నించారట. లోతుగా ఆరా తీస్తే.. వీరంతా వంశీకి రక్షణ కోసమే లాయర్ల అవతారం ఎత్తారని తెలిసింది. మరోవైపు వంశీకి పోలీసులు భారీఎత్తున బందోబస్తు కల్పించడం కూడా వివాదంగా మారింది. వంశీ కాన్వాయ్‌కు ముందు.. వెనుక పెట్రోలింగ్ జీపులతో రక్షణ కల్పించడం ఏంటని టీడీపీ నాయకులు ప్రశ్నించారట. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ నిందితుడిగా ఉన్నారని.. అలాంటి వ్యక్తికి భారీ రక్షణ కల్పించడం ఏమిటని తెలుగుతమ్ముళ్లు ఆగ్రహంతో ఉన్నట్లు సమాచారం. కాబట్టి ఎంతటి వారైనా సరే.. ఏదో రోజు చేసిన పాపం అనుభవించక తప్పదంటూ నెటిజన్లు పోస్టులు పెట్టేస్తున్నారట. ప్రస్తుతం ఈ అంశం.. సోషల్ మీడియాలో చక్కర్లుకొడుతోంది. మరోవైపు.. ఎలా ఉండే వంశీ.. ఎలా అయిపోయారని ఆయన వర్గీయులే చెప్పుకుంటున్నారట.

# అనంతపురంలో సెల్ రికవరీలో రికార్డు

**అనంతపురం :** స్మార్ట్ ఫోన్ ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఒక భాగం అయిపోయింది. ఒక్క పూట అన్నం లేకపోయినా ఉంటారేమో కానీ ఒక్క క్షణం ఫోన్ లేకుంటే ఉండలేని పరిస్థితి ప్రస్తుత కాలంలో నెలకొంది. అలాంటి సెల్ఫోన్ చోరీకి గురైతే మనం పడే టెన్షన్ చెప్పలేనిది. ఎందుకంటే సెల్ ఫోన్ కన్నా అందులో ఉన్న మన డేటా అంత ఇంపార్టెంట్ అయిపోయింది. ప్రస్తుత కాలంలో మనకు కావాల్సిన ప్రతి ఒక్కటి సెల్ఫోన్లో భద్రపరుచుకునే స్థాయికి వచ్చేసాం. అందుకే సెల్ఫోన్ చోరీకి గురైందంటే చాలు మనకి ఎక్కడా లేని టెన్షన్ వచ్చేస్తుంది. ఇప్పుడు ఆ టెన్షన్ అక్కర్లేదు అంటున్నారు అనంతపురం జిల్లా పోలీసులు. మీ ఫోన్ పోయిందా ఆన్లైన్లో మీ ఫోన్ కు సంబంధించిన వివరాలతో కంప్లైంట్ ఇస్తే మీ ఫోను మీ చెంతకే చేరుస్తున్నారు. ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో రాజీపడకుండా వాటిని పోలీసులు రికవరీ చేస్తున్నారు. ఇప్పటి వరకు అనంతపురం జిల్లా పోలీసుశాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 10,195... వీటన్నింటి విలువ సుమారు రూ 18.85 కోట్లు. ఈరోజు అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో రికవరీ మొబైల్ ఫోన్ల మేళా నిర్వహించి... రూ.3.45 కోట్ల విలువ చేసే 1309 మొబైల్ ఫోన్లు బాధితులకు జిల్లా ఎస్పీ జగదీష్ అంచించారు. చొరికి గురై దొరకవని ఆశలు వదలిన సెల్ ఫోన్లను పోలీసుల ద్వారా అందుకుని జిల్లా పోలీసుశాఖ పట్ల హర్షం వ్యక్తం చేసిన బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు అందజేసిన 10,195 మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లావాసులకు- 6504, శ్రీ సత్య సాయి -1012, కర్నూలు- 589, కడప-401, చిత్తూరు-92, గుంటూరు-81, తిరుపతి-55, నెల్లూరు-53, తూర్పు గోదావరి-38, ప్రకాశం-36, కృష్ణ-35, పశ్చిమ గోదావరి-33, విజయవాడ-28, విజయనగరం-21, కాకినాడ-18, శ్రీకాకుళం-15, ఏలూరు-12, ఒంగోలు-09, విశాఖపట్నం-07కర్నాటక -415, తెలంగాణ-385, కేరళ-93, తమిళనాడు-71, మహరాష్ట్ర-60, పశ్చిమ బెంగాల్ - 39, ఉత్తరప్రదేశ్ - 19, బీహార్-15, అస్సాం-13, రాజస్థాన్-11, ఒడిస్సా-09, గుజరాత్-08, మధ్యప్రదేశ్-05, హర్యాన-03, జమ్ము కాశ్మీర్-03, ఛత్తీస్ ఘడ్-02, జార్కండ్-02, డెహ్రాడూన్-01, డిల్లీ-01, పంజాబ్ -01. వినియోగదారులు సెకండ్ హ్యాండ్ ఫోన్ కొనేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

ఆ ఫోన్ కు సరైన బిల్ ఉంటేనే కొనుగోలు చేయాలని తక్కువ ధరకు వస్తుందని సెకండ్ హ్యాండ్ సెల్ ఫోన్లను కొనుగోలు చేస్తే మీరు మీ డబ్బుతో పాటు ఫోన్ కూడా కోల్పో వాల్సి వస్తుందని పోలీసులు హెచ్చరించారు. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనాలని సూచించారు.

**చాట్, భాట్ లేదా సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి :**

సెల్ఫోన్ చోరీకి గురైతే చాట్ భాట్ లేదా సీఈఐఆర్ లో కంప్లైంట్ రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందని అనంత పోలీసులు వెల్లడించారు. ఫోన్ చోరీకి గురైనా మిస్ అయినా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీఈఐఆర్ ద్వారా నమోదు చేసుకోవాలి. సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవచ్చో చాట్ బాట్ లో సూచనలు కూడా చేసినట్లు తెలిపారు. దీంతో వెంటనే సిమ్, ఎఓఇఎ నంబర్లను బ్లాక్ చేస్తారు. దీనివల్ల సదరు మొబైల్ నంబర్ , మొబైల్ ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుంది.

# కేబీఆర్ పార్క్ వద్ద కారు బీభత్సం

**హైదరాబాద్** బంజారాహిల్స్లో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నుంచి కేబీర్ పార్క్ దగ్గర కారు బీభత్సం సృష్టించింది. పోర్షే కారు అతివేగంతో మూలమలుపు వద్ద అదుపుతప్పి గోడను ఢీ కొట్టింది. డ్రైవర్ పరారయ్యాడు. కారుకు ఎలాంటి నంబర్ ప్లేట్ లేదని పోలీసులు గుర్తించారు.

# గులాబీ నేతలకు రివర్స్ పంచ్..

హైదరాబాద్, నవంబర్ 1, (న్యూస్ పల్స్)

అయ్యా నేతలారా.. మీ రాక కోసం మేము వెయిటింగ్. మీకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. మీరందరూ రండి.. ఒక్కరోజు మాతోపాటు కలిసి ఉండండి. మీకోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేశాం. మీరందరూ తికమక చెందకుండా.. మీకు బస ఏర్పాటు చేసిన గదుల వద్ద మీ చిత్రాలను ఉంచాం. ఇక రండి.. ఒక్కరోజు మాతోపాటు ఉండండి.

ఈ మాటలు అంటున్నది ఎవరో కాదు మూసీ పరివాహక ప్రజలు. ఎవరిని ఉద్దేశించో తెలుసా.. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, బిజెపి నేత

# కుటుంబకథా చిత్రంలో క్లైమాక్స్ ఏంటీ



**విజయవాడ :** వైఎస్ కుటుంబకథా ఆస్తుల చిత్రంలో రోజుకో విచిత్రం వెలుగుచూస్తోంది. ఇదో డైలీ సీరియల్ లా మారింది. ఎవరి వెర్షన్ వారిదే అన్నట్లుగా సీన్ టూ సీన్ నడుస్తోంది. ఎవరి యాంగిల్ లో చూస్తే వారిదే కరెక్ట్ అనిపించేలా హైడ్రామా రక్తి కడుతోంది. ఇది కచ్చితంగా కుటుంబ వ్యవహారమే అని అనుకోవడానికి వీలు లేకుండా బహిరంగ లేఖలు రిలీజ్ చేసుకోవడం పొలిటికల్ గా ఆసక్తికరంగా మారింది. చివరకు జగన్, షర్మిల తల్లి విజయమ్మ కూడా లేఖ ద్వారా తన వెర్షన్ వెల్లడించారు. తన కూతురి వైపే మొగ్గు చూపారు. జగన్-షర్మిల ఆస్తి పంపకాల మ్యాటర్ కథ క్లైమాక్స్ కు చేరుతుందా.. అంటే ముమ్మాటికీ కాదన్న సమాధానమే వస్తోంది. ఎందుకంటే ఇందులో ట్విస్టులు మామూలుగా లేవు. ఒకరిని మించి మరొకరు కౌంటర్లు విసురుకుంటున్నారు. ఆస్తిలో ఇవ్వాల్సినవి ఎప్పుడో ఇచ్చేశానని జగన్ అంటుంటే.. వైఎస్సార్ చెప్పినట్లు ఎక్కడ ఇచ్చారన్నది షర్మిల లా పాయింట్. అంతే అక్కడి నుంచి కథ ముందుకు అస్సలు సాగడం లేదు. మధ్యలో లేఖలతో డైలాగ్ వార్ లు కూడా నడుస్తున్నాయి. సొంతంగా సంపాదించుకున్నది ఎందుకివ్వాలి, ఎందుకు ఇవ్వకూడదు అన్న లా పాయింట్ల చుట్టూ పంపకాల వ్యవహారం హాట్ డిబేట్ గా మారిపోయింది. ఇక లాభం లేదు విజయమ్మ రంగంలోకి దిగాల్సిందే.. ఇద్దరు బిడ్డల మధ్య ఆస్తి తగాదా తెంపాల్సిందే అని వైఎస్ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న వారంతగా ఒక్కొక్కరుగా బయటికొచ్చి ఇప్పటికే మాట్లాడారు. దీంతో ఫైనల్ గా విజయమ్మ తెరపైకి వచ్చారు. ఇద్దరు బిడ్డల ఆస్తి తగాదాకు ఫుల్ స్టాప్ పెడుదామని లేఖ ద్వారా ప్రయత్నమైతే చేశారు గానీ అది మరింత అగ్గి రాజుకునేలా మారిపోయింది. ఇంతకీ విజయమ్మ ఏమన్నారంటే.. జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే చాలా బాధేస్తోందని, జరగకూడనివన్నీ తన కళ్ల ముందే జరిగిపోతున్నాయన్నారు. వైఎస్ కుటుంబాన్ని ఆదరించే వారు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని, అబద్ధాల పరంపర కంటిన్యూ కాకూడదని, ఈ ఘటనలు తన పిల్లలిద్దరికే కాదు.. రాష్ట్రానికీ మంచిది కాదంటూ లేఖ ద్వారా వివరించే ప్రయత్నం చేసుకొచ్చారు. వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాట్లాడుతున్నది.. వాళ్లు ప్రేమించే వైఎస్ఆర్ గురించేనని మరిచారని, తీస్తున్నది ఆయన కుటుంబ పరువు అనే స్పృహ లేకుండా.. ఎన్నో అసత్యాలు చెప్పారన్నారు. వైఎస్ బతికి ఉండగానే ఆస్తులు పంచేశారని అన్నారని, అది అవాస్తవమని చెప్పారు విజయమ్మ. విజయసాయి రెడ్డి ఆడిటర్‌గా ఉన్నారు కాబట్టి ఆయనకు అన్నీ తెలుసని కూడా చెప్పారు. వైవీ సుబ్బారెడ్డి ఈ ఇంటి బంధువుగా ఎంవోయూపై సాక్షి సంతకం చేశారని, అయినా.. మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం చాలా బాధ కలిగించిందన్నారు. ఫైనల్ గా విజయమ్మ తేల్చిన విషయం ఏంటంటే.. రాజశేఖర్ రెడ్డి మాట ప్రకారం.. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానమని, ఇదే నిజమన్నారు. అంతే కాదు.. ఆస్తులు వృద్ధిలోకి తేవడంలో జగన్ కష్టం ఉందని, కానీ అన్ని ఆస్తులూ కుటుంబ ఆస్తులే అన్నది కూడా నిజమన్నారు. ఫైనల్ గా షర్మిల పాలిటిక్స్‌లో జగన్ చెప్పినట్లు చేసిందని, జగన్ కోసం నిస్వార్థంగా కష్టపడిందని, అధికారంలో రావడానికి ఆమె కృషి ఎంతో ఉందని చెప్పడం ద్వారా పాపకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోనని క్లారిటీ ఇచ్చుకున్నారు. కాబట్టి విజయమ్మ తన స్టాండ్ ఏంటో చెప్పేశారు. ఆస్తి పంపకాల విషయంలో షర్మిలవైపే నిలిచారు. ఇప్పటికే జగన్ కు విజయమ్మ దూరంగా ఉంటున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇద్దరి మధ్య రావొద్దనుకుని అమెరికాకే పరిమితం అయ్యారు. కాబట్టి ఇప్పుడు విజయమ్మ మధ్యవర్తిగా తాను చెప్పాల్సినవి చెప్పారు. అయితే ఇద్దరూ తల్లి మాట వినేటట్లు ఉంటే ఈ గొడవ రచ్చకెందుకు ఎక్కుతుంది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. విజయమ్మ మాట వినేదే లేదని జగన్ వర్గం అంటున్న మాట. అందుకే విజయమ్మ లేఖపై వైసీపీ ఎక్స్ వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ లెటర్ కూడా రిలీజ్ చేసింది. అందులో ఏం చెప్పారంటే.. వైఎస్సార్ సతీమణిగా, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి తల్లిగా విజయమ్మగారిని తాము గౌరవిస్తామని, అయితే ఆమె విడుదల చేసిన బహిరంగ లేఖ ద్వారా ఆమె షర్మిల ఒత్తిడికి లొంగిపోయారని అర్థమవుతోందని రాసుకొచ్చారు. అంతే కాదు.. విజయమ్మ రాసిన లేఖలో జగన్ బెయిల్ రద్దు కుట్రను ప్రస్తావించకపోవడం చూస్తుంటే ఇది వివాదాన్ని మరింత పెంచేందుకు చేస్తున్న ప్రయత్నంగానే కనిపిస్తోందని వైసీపీ అంటోంది. ఇది ముమ్మాటికీ చంద్రబాబుకు మేలు చేయడమే అని, విజయమ్మగారికి ధర్మమేనా.. అంటూ ప్రశ్నిస్తోంది జగన్ వర్గం. ఇద్దరు బిడ్డల మధ్య తటస్థంగా ఉండాల్సింది పోయి ఆమె ఇలా పక్షపాతంగా వ్యవహరించడం బాధాకరమని, విజయమ్మ వ్యవహారంతో వైఎస్సార్ అభిమానులు కలత చెందుతున్నారంటూ రాసుకొచ్చారు. సో అదీ మ్యాటర్. అంటే ఈ ఎపిసోడ్ ఇంకా కంటిన్యూ అవుతుందని, లెక్కలు తేలే వరకు ముగిసేది కాదన్న విషయమే ఏపీలో అందరికీ అర్థమవుతున్న విషయం. వైసీపీ అలా కౌంటర్ లెటర్ రిలీజ్ చేసిందో లేదో.. ఇలా షర్మిల కూడా మరోసారి రంగంలోకి దిగారు. జగన్ బెయిల్ రద్దు చేసేందుకు కుట్ర అనడం ఈ శతాబ్దపు పెద్ద జోక్ అని అన్నారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లను కాదు.. 32 కోట్లు విలువ చేసే కంపెనీ స్థిరాస్తి మాత్రమే అని గుర్తు చేస్తున్నారు. స్టేటస్ కో ఉన్నది షేర్స్ మీద కాదని, గతంలో కూడా ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసినప్పటికీ.. వాటి షేర్లు.. స్టాక్ మార్కెట్ లో ట్రేడింగ్, ట్రాన్స్ ఫర్లను మాత్రం ఆపలేదంటున్నారు. 2019లో షర్మిలకు 100 శాతం వాటాలు బదలాయిస్తామని స్పష్టంగా పేర్కొంటూ ఓూజ మీద సంతకం చేసినప్పుడు బెయిల్ రద్దు అవుతుందని తెలియదా అని మరోసారి ప్రశ్నించారు. అంతే కాదు మరో ఎగ్జాంపుల్ ఇచ్చారు. 2021లో క్లాసిక్ రియాలిటీ, సండూర్ పవర్ కి చెందిన, సరస్వతి షేర్లను 42 కోట్లకు అమ్మ విజయమ్మకు ఎలా అమ్మారని ప్రశ్నిస్తున్నారు. షేర్స్ ట్రాన్స్ ఫర్ కి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని తెలుసు కాబట్టే అలా చేశారని, ఇప్పుడు మాత్రం రాజకీయాలు చేస్తున్నారంటూ కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. సో ఏ లెక్కన చూసినా ఈ ఆస్తి వివాదం ఇప్పట్లో సద్దుమణిగేలా కనిపించడం లేదు. వైఎస్సార్ చెప్పారు కాబట్టి వాటాలు వదులుకోబోనని షర్మిల అంటున్నారు. ఇవ్వాల్సినవి ఇచ్చేశాను, ఇక ఇచ్చేదేమీ లేదని జగన్ అంటున్నారు. మ్యాటర్ ఇక కోర్టులే తేల్చాలి.

## ఏ ప్రభుత్వం ఉన్నా....
# కేతిన్ దేశాయ్‌కు మాత్రం

**తిరుమల :** పాలకమండలిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారికి కూడా అవకాశం లభించింది. తెలుగుదేశం పార్టీ నుంచి నర్సిరెడ్డికి, జనసేన పార్టీ నుంచి మహేందర్ రెడ్డికి చోటు దక్కింది. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి గత కొద్దిరోజులుగా వివాదాలు వినిపిస్తున్నా. లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారని విమర్శలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసింది. ఈ ఘటనకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఈ వివాదంలో తెలుగుదేశం పార్టీ, వైసిపి పరస్పరం విమర్శలు చేసుకున్నాయి. ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత నాడు వైసిపి ఏర్పాటు చేసిన పాలకమండలి రద్దయింది. దీంతో కూటమి ప్రభుత్వం కొత్తగా పాలకమండలిని ఏర్పాటు చేసింది. చైర్మన్ గా బీ ఆర్ నాయుడు పేరును ప్రకటించింది. బి.ఆర్ నాయుడు పేరు ఎప్పటినుంచో ప్రచారంలో ఉన్నప్పటికీ.. ఇటీవల ఆయన కుమారుడి పై మాదకద్రవ్యాల ఆరోపణలు వచ్చాయి. దీనిని సాక్షి మీడియా పదేపదే రాసింది. మాదగ ద్రవ్యాలు స్వీకరించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి తండ్రికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ పదవి ఎలా ఇస్తారంటూ సాక్షి మీడియా కథనాల మీద కథనాలు రాసింది. అయితే అవన్నీ పూర్తి నిరాధారమని తేలడంతో బీఆర్ నాయుడు కు లైన్ క్లియర్ అయింది. మొత్తంగా 24 మందితో కూడిన సభ్యులతో తిరుమల తిరుపతి దేవస్థానం నూతన పాలక మండలి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫైనల్ చేశారు. బుధవారం సాయంత్రం నూతన పాలక మండలిని ప్రకటించారు. బీఆర్ నాయుడి పేరును చైర్మన్ గా ప్రకటించడం పెద్దగా ఆశ్చర్యం కలిగించకపోయినప్పటికీ.. పాలకమండలిలో ఒక వ్యక్తి పేరు మాత్రం మీడియా వర్గాలను ప్ షాక్ కు గురిచేసింది. ఎందుకంటే గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. నియమించిన పాలకమండలిలో అతడు ఉన్నాడు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పాలక మండలి లోనూ అతడు సభ్యుడుగా ఉన్నాడు.. ఆ సభ్యుడి పేరు ఆదిత్ దేశాయ్.. అతడు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యుడు కేతన్ దేశాయ్ కుమారుడు. కేతన్ దేశాయ్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కు చైర్మన్ గా పనిచేశాడు. అనేక అవినీతి కేసులలో అరెస్ట్ అయ్యాడు. అనేక అక్రమాలకు పాల్పడి రెండుసార్లు పదవి కూడా పోగొట్టుకున్నాడు. చాలా కాలం పట్టు జైల్లో ఉన్నాడు. అయితే అతడు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో సభ్యుడు కావడం ఏంటని చాలామంది హైకోర్టులో పిటిషన్లు కూడా దాఖలు చేశారు. ఈ వ్యవహారంపై హైకోర్టు విచారణ సాగించి.. కేతన్ దేశాయ్ ని పాలకమండలిలో సభ్యుడిగా నియమించడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. ప్రభుత్వ వ్యవహారశైలి పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కేతన్ దేశాయ్ ది అవినీతి చరిత్ర. అక్రమాల పుట్ట. అతడు ఎన్నో అవకతవకలకు పాల్పడ్డాడు. కోట్లను వెనకేసుకున్నాడు. అయితే అతని కుమారుడికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలిలో సభ్యుడి అవకాశం ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కేతన్ దేశాయ్ కుమారుడు ఆదిత్ దేశాయ్ కూడా హెల్త్ కేర్ లోనే కొనసాగుతున్నాడు.. అయితే అటువంటి వ్యక్తికి టిటిడి బోర్డులో సభ్యుడిగా అవకాశం ఇవ్వడం ఒకింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నాడు వైసీపీ ప్రభుత్వంలో.. నేడు కూటమి ప్రభుత్వంలో బోర్డు సభ్యుడిగా అవకాశం దక్కించుకున్నారంటే అదిత్ దేశాయ్ ఎంత శక్తివంతుడో అర్థం చేసుకోవచ్చు. అతడు జూనియర్ వైద్యుల సంఘాలను నిర్వహిస్తున్నాడు. బిజెపి పెద్దలకు అత్యంత దగ్గరగా ఉంటాడు. అందుకే పార్టీలతో సంబంధం లేకుండా అతడు తిరుమల తిరుపతి దేవస్థానం లో సభ్యుడిగా కొనసాగుతున్నాడు. టీటీడీ ప్రకటించిన పాలక మండల లో బిజెపి కోటా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎవరికీ అవకాశం లభించలేదు . ఇక కర్ణాటక, తమిళనాడు ఇతర రాష్ట్రాలకు చెందినవారికి అవకాశం కల్పించారు. అయితే వీరంతా భారతీయ జనతా పార్టీకి చెందిన వారిని తెలుస్తోంది. స్థూలంగా చెప్పాలంటే తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి లో సగం మంది బిజెపి సిఫారసు చేసిన వ్యక్తులే. ఇక పాలకమండలిలో రామోజీరావు మనవరాలి అత్తగారు సుచిత్ర ఎల్లా కు సభ్యురాలిగా అవకాశం లభించింది.

# ఆరునే డీఎస్సీ నోటిఫికేషన్

**ఏలూరు :** ఏపీలో ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చే దిశగా కూటమి సర్కార్ వడివడిగా అడుగులేస్తోంది. ఇప్పటికే ఉచిత గ్యాస్, ఇసుక, అన్న క్యాంటీన్ల విషయంలో ప్రజాదరణ పొందుతున్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు తీపి కబురు అందించింది. చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశాక తొలి సంతకం మెగా డీఎస్సీ పైనే పెట్టారు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగం కల్పిస్తాం అని ప్రచారం చేశారు. పైగా బాబు వస్తే జాబు గ్యారెంటీ అనే ప్రచారం బాగా పాపులర్ అయింది. ఆ నినాదంతోనే కూటమి సర్కార్ ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించారు. మెగా డీఎస్సీ కి నోటిఫికేషన్ ఇచ్చేందుకు చంద్రబాబు సర్కార్ సిద్ధమయింది 6న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తున్నట్లు కీలక ప్రకటన చేశారు. 16 వేల మూడువందల నలభై ఏడు పోస్టులతో నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. నోటిఫికేషన్ ప్రక్రియ నుంచి పరీక్షల నిర్వహణ, పోస్టింగుల ప్రక్రియ ఇవన్నీ కలిసి దాదాపు నాలుగు నెలల పరిధిలోగా మెగా డీఎస్సీని విజయవంతంగా పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. 2025-26 సంవత్సరానికి గాను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తి చేసి..విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ మెగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని జిల్లాలు, మండలాలవారీగా ఉపాధ్యాయ ఖాళీల వివరాలను సేకరించి మొత్తం ఎన్ని ఖాళీలు భర్తీ చేయాలో ప్రభుత్వానికి నివేదిక అందించింది విద్యాశాఖ. సంబంధిత పోస్టులకు రిజర్వేషన్లు ఎలా అమలుచేయాలి..న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా సవ్యంగా మెగా డీఎస్సీని నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేశారు. టెట్ పరీక్ష ఫలితాలను నవంబర్ 2న విడుదల చేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన ఫైనల్ కీ విడుదలయింది.

# వాహనాలకు వన్ టైమ్ సెటిల్ మెంట్

**విజయవాడ :** విజయవాడ బుడమేరు వరదల్లో మునిగిన వేలాది వాహనాలకు పరిహారం చెల్లింపులో బీమా కంపెనీల మోసాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. వరదలు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా పరిహారం చెల్లింపు మాత్రం కొలిక్కి రావడం లేదు. వాహనాల డీలర్లు, ఇన్సూరెన్స్ కంపెనీలు, సెకండ్ హ్యాండ్ వెహికల్ విక్రేతలు కుమ్మక్కై వన్ టైమ్ సెటిల్మెంట్ పేరుతో చౌకగా వాహనాలను కొట్టేస్తున్నారు. ఎదురు తిరిగిన వారిని భయపెట్టి, కొర్రీలు వేసి అరకొరగా పరిహారం చెల్లిస్తున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు విజయవాడలో 32 డివిజన్లలో పలు ప్రాంతాలు వరద ముంపుకు గురయ్యాయి. వరదల్లో వేలాది వాహనాలు నీట మునగడంతో వాటి యజమానులు తీవ్రంగా నష్టపోయారు. ఆటోల వరకు ప్రభుత్వం పరిహారం చెల్లించినా సొంత కార్లు, ట్రావెల్స్ నిర్వాహకులు, టాక్సీలు బాగా నష్టపోయారు. మరోవైపు ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం చెల్లించకుండా వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేసుకోవాలని ఒత్తిళ్లకు గురి చేస్తుండటంతో చాలా మంది అరకొర పరిహారంతో సరిపెట్టుకున్నారు. వాహనాల డీలర్లు మరమ్మతు ఖర్చులకు భారీగా అంచనాలు రూపొందించి, ఇన్సూరెన్స్ కంపెనీలు చెల్లించే పరిహారం కంటే ఎక్కువ ఖర్చవుతుందని ఎస్టిమేషన్లు ఇస్తున్నారు. దీంతో బాధితులు ఆ భారం భరించలేక వచ్చిన కాడికి వాహనాలు వదిలేసుకుంటున్నారు. ఇలాంటి ఘటనలపై నియంత్రణ లేక పోవడం, ఫిర్యాదు చేయడానికి తగిన ఏర్పాట్లు లేకపోవడంతో మోసాలు కొనసాగుతూనే ఉన్నాయి. వాహనాల డీలర్లు, షోరూమ్‌లు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు కలిసి కట్టుగా సాగిస్తున్న దందాలో ఇప్పటికే వందలాది మంది వాహనాలను కారు చౌక ధరలకు వదులుకోవాల్సి వచ్చింది. బుడమేరు వరదల్లో దెబ్బతిన్న వాహనదారులకు బీమా చెల్లింపులకు సంబంధించి పెండింగులో ఉన్న దరఖాస్తులను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని బీమా సంస్థల ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఇటీవల వచ్చిన వరదలకు సంబంధించి చేపట్టిన సహాయక చర్యలు, బాధితులకు పంపిణీ చేసిన పరిహారంపై అధికారులతో సచివాలయంలో బుధవారం సీఎం సమీక్ష నిర్వహించారు. వరద ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో కూడా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆ జిల్లాల పరిస్థితిని సమీక్షించారు. ఎన్టీఆర్ జిల్లాలో వరదలకు నష్టపోయిన వాహనదారులకు బీమా చెల్లింపు దరఖాస్తుల్లో ఇంకా 262 పెండింగులో ఉండటంపై సిఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో విశాఖపట్నంలో హుదుద్ తుపాన్ వచ్చిన సమయంలో కేవలం నెల రోజుల్లోపే బాధితులకు బీమా సొమ్మును అందించామని, ఆ తరహాలో ఇప్పుడు ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. పెండింగులో ఉన్న క్లెయిమ్ దరఖాస్తులన్నీ 15 రోజుల్లో పరిష్కరించి బాధితుల ఖాతాలో బీమా సొమ్ము జమ చేయాలని బీమా సంస్థల ప్రతినిధులు, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా లబ్ధిదారుల జాబితాను వార్డు సచివాలయాల్లో ప్రదర్శించాలని సూచించారువరదల్లో దెబ్బతిన్న చిరు వ్యాపారులకు చెల్లించాల్సిన పరిహారాన్ని తక్షణం విడుదల చేయాలని ఆదేశించారు. వరదలకు ప్రజలు ఎన్ని కష్టాలు పడ్డారో స్వయంగా చూశానని....ఏ ఒక్కరికీ సాయం అందకుండా ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయ పడ్డారు.?

# జగన్‌తో జనం ఎక్కడ....

**కడప :** జగన్ పులివెందులలో ఉన్నారు. జగన్ చుట్టూ ఇప్పుడు ఎంపీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ మాజీ సీఎం అంజాద్ బాషా, రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు వంటి వారు మాత్రమే కనిపిస్తున్నారు. జగన్ వస్తే జనం తండోపతండాలుగా వస్తారు. అందున పులివెందుల వచ్చారంటే ఈ స్థాయిలో వస్తారో తెలియంది కాదు. అయితే ఎందుకు అక్కడ పరిణామాలు మారిపోయాయి. ఇప్పుడు జగన్ వస్తే జనాలు పెద్దగా రావడం లేదు. వైసీపీ శ్రేణులు అయితే కామన్ గా వచ్చి పోతున్నారు. కానీ జిల్లా ప్రజలు మాత్రం పెద్దగా ఆసక్తి కనబరచడం లేదు. గత మూడు రోజులుగా జగన్ పులివెందులలో గడుపుతున్నారు. అయితే జనాలు పెద్దగా రాకపోవడంతో ఆయన గృహం వెలవెలబోతోంది. దీంతో జగన్ సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం.. కనీసం ప్రతిపక్ష హోదా దక్కకపోవడంతో జగన్ ఫేమ్ గణనీయంగా పడిపోయింది. సొంత పార్టీ శ్రేణులు సైతం పార్టీకి భవిష్యత్తు ఉంటుందో లేదో నన్న ఆందోళనతో ఉన్నారు. ప్రజలు మరోసారి ఛాన్స్ ఇస్తారా? ఇవ్వరా? అన్న అనుమానం కూడా వెంటాడుతోంది. దీనికి తోడు రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తి వివాదం తెరపైకి వచ్చింది. రోజుకో మలుపు తిరుగుతోంది. విజయమ్మ సైతం జగన్ వైఖరిని తప్పు పట్టేలా సంకేతాలు ఇచ్చారు. ఆ ప్రభావం కడప జిల్లా పై పడింది. అందుకే జగన్ పర్యటనను పెద్దగా జనాలు పట్టించుకోవడంలేదని తెలుస్తోంది. ప్రస్తుతం జగన్ పులివెందులలో ఉన్నారు. జగన్ చుట్టూ ఇప్పుడు ఎంపీ అవినాష్ రెడ్డి, డిప్యూటీ మాజీ సీఎం అంజాద్ బాషా, రాచమల్ల శివప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు వంటి వారు మాత్రమే కనిపిస్తున్నారు. వారు కొద్దిపాటి జనం తీసుకొచ్చి పరవాలేదనిపిస్తున్నారు. అయితే అలా వస్తున్న జనం కూడా ఎక్కువ సమయం అక్కడ ఉండడం లేదు. దీంతో జన సమీకరణ పై జగన్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. నేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఐదేళ్లలో జిల్లా ప్రజలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు జగన్. వారి సమస్యలకు ఎటువంటి పరిష్కార మార్గం చూపలేదు. కేవలం సంక్షేమ పథకాలు ఇచ్చామన్న ధోరణితో ఉండేవారు. వైసిపి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని సైతం పట్టించుకున్న దాఖలాలు లేవు. ఆ ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. ఓడిపోయిన తర్వాత ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రజలు ముఖం చాటేశారు. ఇప్పుడు సమస్యలను విన్నవించినా ఏం చేస్తారని.. పరిష్కార మార్గం ఎలా చూపిస్తారని ఎక్కువమంది ప్రజలు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించడం లేదు. ఇక ద్వితీయ శ్రేణి నాయకత్వం సైతం జగన్ ను చూసేందుకు పెద్దగా ముందుకు రావడం లేదు. ఇప్పుడు వెళ్లిన వేస్ట్ అన్నభావనతో వారు ఉన్నారు. మొత్తానికైతే జగన్ కు జనాకర్షణ తగ్గింది. అది కూడా పులివెందులలోనే కావడం విశేషం.



# లండన్‌లో ప్రియాంక దీపావళి వేడుకలు

బాలీవుడ్ నటి, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

తన భర్త నిక్ జొనాస్‌తో కలిసి ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్‌తో వేడుకలను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి హాలీవుడ్ స్టార్స్, ఫ్రెండ్స్‌కు ప్రత్యేకంగా పార్టీ ఇచ్చారు. లోని జింఖానా రెస్టారెంట్‌లో వీరు తమ ఫ్రెండ్స్‌కు ఈ పార్టీ ఇచ్చినట్లు తెలుస్తోంది . ఈ సందర్భంగా పీసీ సంప్రదాయ చీర కట్టులో మెరిశారు. సబ్యసాచి డిజైన్ చేసిన రెడ్ శారీలో ఎంతో అందంగా కనిపించారు. నిక్ సైతం సంప్రదాయ కుర్తా ధరించి ఆకట్టుకున్నారు. పార్టీ సందర్భంగా తమ ఫ్రెండ్స్‌కు వీరు ఇండియన్ స్వీట్స్‌ను గిఫ్ట్‌గా అందించినట్లు తెలుస్తోంది. పీసీ దివాళీ పార్టీకి సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.



# సంక్రాంతికి టపాసులు పేలుద్దాం

'ఎఫ్ 2', 'ఎఫ్ 3' చిత్రాల సక్సెస్ తర్వాత విక్టరీ వెంకటేశ్ - దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. శ్రీవేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే పేరు ఖరారు చేశారు. దీనికి సంబంధించిన పోస్టర్ విడుదల చేసి, 2025లో సంక్రాంతి పండుగకు సినిమాను రిలీజ్ చేయబోతున్నాం అని తెలిపారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా సిద్ధమవుతోంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిల్ రావిపూడి వెంకటేశ్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2 చిత్రం 2019 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొచ్చింది. తదుపరి సరిలేరు నీకెవ్వరూ' చిత్రాన్ని 2020 సంక్రాంతికి విడుదల చేశారు. మూడేళ్ల తర్వాత మళ్లీ ఆయన చిత్రం సంక్రాంతికి రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు అనిల్ రావిపూడి ట్వీట్ చేశారు.

"ప్రేక్షకుల ఆశీస్సులు, సపోర్ట్‌తో మరోసారి సంక్రాంతి రాబోతున్నాం. ఈసారి సంక్రాంతికి మరింత థ్రిల్, ఫన్‌ను అందించబోతున్నాం. ఈ సారి నవ్వుల టపాసులు సంక్రాంతికి పేలుద్దాం" అని పేర్కొన్నారు.

# విజయ్ దళపతికి రజినీ అభినందనలు

తమిళ నటుడు స్టార్ విజయ్ దళపతి రాజకీయ పార్టీని స్థాపించారు. ఇటీవల తమిళగ వెట్రి కళగం పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. తన పార్టీ రాజకీయాల్లో నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. రాజకీయ ప్రయాణంలో, టీవీకే నిర్మాణాత్మక విమర్శలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని ప్రకటించారు. విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై సూపర్ స్టార్ రజనీకాంత్ స్పందించారు.

విజయ్ రాజకీయ రంగ ప్రవేశం విజయవంతమైందని ప్రశ్నించారు. టీవీకే తొలి బహిరంగ సభను చాలాచక్కగా నిర్వహించారంటూ అభినందించారు. విజయ్ తన పార్టీ సభను ఎంతో విజయవంతంగా నిర్వహించారనన్న ఆయన.. అందుకు అభినందిస్తున్నానని చెప్పారు. అక్టోబర్ 27న విల్లుపురం జిల్లా విక్రవండిలో టీవీకే భారీ సభ నిర్వహించింది. విజయ్ అభిమానులు, మద్దతుదారులు భారీగా తరలివచ్చారు. ప్రసంగం వాడీవేడిగా సాగింది. బీజేపీ, డీఎంకే పార్టీలను తమ ప్రత్యర్థులుగా ప్రకటించారు. అలాగే, పలు పార్టీలకు స్నేహహస్తాన్ని అందించారు. 2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 234 స్థానాల్లోనూ పోటీ చేయనున్నట్లు విజయ్ ప్రకటించారు.



# ఇది ఊహకందని కథ

## - సింహంతో రాజమౌళి



ఏ సినిమాకైనా కథే బలం. అందుకే మూవీ రిలీజ్ అయ్యే వరకు స్టోరీ ఏంటో రివీల్ కాకుండా జాగ్రత్త పడుతుంటారు మేకర్స్. కొందరు దర్శకులైతే స్టోరీ లైన్ ఏంటో రివీల్ చేసేందుకు కూడా ఇష్టపడరు. అయితే దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాత్రం దీనికి పూర్తి విభిన్నమనే చెప్పాలి. సినిమా సెట్స్ మీదకు వెళ్లకముందే కథ చెప్పేస్తాడు జక్కన్న. హీరోతో కలసి ప్రెస్ మీట్ పెట్టి మరీ తాము ఏం తీయబోతున్నామో వివరిస్తాడు. సినిమా కథ ఎలా సాగుతుంది, చిత్రం నుంచి ఏమేం ఆశించొచ్చో ముందే చెప్పేసి అందుకు తగ్గట్లుగా ఆడియెన్స్‌ను ప్రిపేర్ చేస్తాడు.

కథ ఏంటనేది చెప్పినా కళ్లుచెదిరే విజువల్స్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లు, సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే గ్రాఫిక్స్, అద్భుతమైన మేకింగ్‌తో థియేటర్లకు వచ్చిన ప్రేక్షకుల్ని సీట్లకు కట్టిపడేస్తాడు రాజమౌళి. రాజమౌళిలా స్టోరీ ముందే చెప్పి ఆడియెన్స్‌ను బిగ్ స్క్రీన్స్‌కు రప్పించడం, ఒకవేళ వచ్చినా మూడు గంటల పాటు కళ్లు తిప్పుకోకుండా ఎంటర్‌టైన్ చేయడం అంత ఈజీ కాదు. అందుకే ఇతర దర్శకుల కంటే జక్కన్న ఎంతో స్పెషల్ అనే ముద్ర వేయించుకున్నాడు. వరుస పాన్ ఇండియా హిట్స్‌తో దూసుకెళ్తున్న దర్శకధీరుడు ఇప్పుడు సూపర్‌స్టార్ మహేష్ బాబుతో తెరకెక్కించనున్న 29 చిత్రం పనుల్లో బిజీగా ఉన్నాడు. నిత్యం వార్తల్లో నిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ గురించి రాజమౌళి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చాడు. ఒక్క ఫొటోతో మూవీ కథ ఏంటో చెప్పేశాడు.

# దర్శకుడిని పెళ్లాడబోతున్న హీరోయిన్





కోలీవుడ్‌కు చెందిన హీరోయిన్ రవీనా తన ప్రియుడుని పరిచయం చేసింది. ఆయనతో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. పైగా త్వరలోనే ప్రియుడిని పెళ్ళాడనున్నట్టు సూచన ప్రాయంగా వెల్లడించింది. సోషల్ మీడియాలో ఈ వార్త బాగా వైరల్ అవుతోంది. కోలీవుడ్‌లో డబ్బింగ్ కళాకారిణిగా కెరీర్ ప్రారంభించిన రవీనా.. ప్రదీప్ రంగనాథన్‌తో కలిసి నటించిన 'లవ్‌టుడే' చిత్రంలో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. రవీనా తల్లి శ్రీజ కూడా సౌత్ ఇండియన్ మూవీ ఇండస్ట్రీలో ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్టుగా కొనసాగుతున్నారు. ఉదయనిధి స్టాలిన్ హీరోగా వచ్చిన మా మన్నన్ సినిమాలో ఫహద్ ఫాజిల్‌కు భార్యగా నటించి మంచి గుర్తింపును దక్కించుకుంది. అయితే, 'వాలాట్టి' అనే మలయాళ చిత్రానికి దర్శకత్వం వహించిన దేవన్ జయకుమార్ ను రవీనా ప్రేమించింది. ఈ చిత్రానికి డబ్బింగ్ చెప్పే సమయంలో వీరిద్దరు ప్రేమలో పడ్డారు.

ఈ విషయాన్ని తాజాగా తన ఇన్‌స్టా ఖాతాలో ఫోటో షేర్ చేసి బహిర్గతం చేశారు. వీరిద్దరికి సినీ ప్రముఖులు ముందస్తు శుభాకాంక్షలు చెబుతున్నారు.

# కురుమూర్తికి ప్రత్యేక బస్సులు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. తెలంగాణలో ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులను టీజీఎస్‌ఆర్టీసీ నడుపుతోంది. జాతరలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఉత్సవం ఈ నెల 8వ తేదిన ఉండగా 7 నుంచి 9వ తేది వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆయా రోజుల్లో ప్రత్యేక బస్సులను హైదరాబాద్ నుంచి సంస్థ అందుబాటులో ఉంచుతోంది. ఎంజీబీఎస్ నుంచి ఆరాంఘర్, మహబూబ్‌నగర్ మీదుగా జాతరకు వెళ్తాయి. ఈ స్పెషల్ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్‌ను సంస్థ కల్పిస్తోంది. టికెట్ల బుకింగ్ కోసం http://tgsrtcbus.in వెబ్ సైట్‌ను సంప్రదించగలరు. ఈ ప్రత్యేక బస్సులను ఉపయోగించుకుని సురక్షితంగా కురుమూర్తి స్వామిని దర్శించుకోవాలని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం కోరుతోంది. ఈ విషయాలను ఎక్స్ వేదికగా శుక్రవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

# డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలు పెంచటంపై సంబరాలు

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కల్వకుర్తి విద్యార్థులు




**నాగర్ కర్నూల్ (ప్రశ్న న్యూస్)** వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచుతూ ప్రజా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయటంపై శుక్రవారం కల్వకుర్తి బిసి బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి చిత్ర పటం ముందు కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ రాధిక మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డైట్ %ఴ% కాస్మొటిస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకి బిసి గురుకులాల కార్యదర్శి సైదులు కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సింధూజ, టీచర్లు శ్యామల, అస్ర బేగం, అనిత,మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలి

## - ఏఐటీయుసీ మండల కార్యదర్శి కృష్ణ




**కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని డివిజన్ శ్రీశ్రీనగర్ ఏఐటీయుసీ మండల సమితి ఆధ్వర్యంలో ఈ నె5 105 నవ్యవస్థపాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఇందిరాపార్క్ వద్ద ఈ నె5 జరుగనున్న ఆటో, క్యాబ్, ప్రైవేటు మోటార్స్, డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించా లని చేపడుతున్న మహాధర్నాను కూకట్ పల్లి ఏఐటీయుసీ మండల కార్యదర్శి జి. కృష్ణ జయప్రదం చేయాలని సూచించారు. అనంతం కృష్ణ కార్యక్రమంలో హాజరై కార్మిక జెండా ఎగరావేవేశారు. అనంతరం ఎనో పోరాటాలు చేసి తెచ్చుకున్న కార్మిక చట్టాలను ఇప్పుడున్న ప్రభుత్వాలు రద్దు చేస్తున్నాయని అన్నారు. కనుక కార్మికుల సమీకరించి కార్మిక, రైతు, ప్రజా వెతిరేకంగా ప్రభుత్వలను గద్దెదించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేశాక ఆటో కార్మికుల బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ 12500 ఆటో భృతి కల్పించాలని, ఆటో మీటరు ఛార్జీలు పెం చాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో ఏఐటీయూసీ నాయకులు మనోచారి, రాజు గౌడ్, దావీద్, రాములు, కృష్ణాచారి, ఉమాదేవి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బుజిరంపేట్ విద్యార్థినిలు




**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** సిద్దిపేట జిల్లా ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా కబడ్డీ పోటీలో మెదక్ జిల్లా తరుపున పాల్గొన్న కౌడిపల్లి మండలం బుజిరంపేట్ విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు %ఖ%-17 విభాగం లో గా. వైష్ణవి, %ఖ%-14 విభాగం లో దీక్ష, తహసీన్ బీ ఏంపిక కావడం జరిగింది.ఏంపికైన విద్యార్థినిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాకాంత్, ఉపాధ్యాయులు, పీడీ శేఖర్ అభినదించడం జరిగింది. రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి లో రానించాలని కోరారు విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులను పూలమాలతో ఘనంగా సత్కరించి అభిమానించారు .

# డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ ని సన్మానించి సత్కరించిన ఫాస్టర్ బెన్నీ, శ్రీలత

**డాక్టర్ జానకిరామ్ ను ఘనంగా సన్మానించిన**
**క్రైస్తవ సోదర సోదరీమణులు**
**పోతరాజుపల్లి పిలదెల్ఫియా ప్రార్థన మందిరంలో**
**ముగిసిన ఉపవాస దీక్షలు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతారాజుపల్లిలోని పిలదేల్ఫియా చర్చిలో డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ ని ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు, క్రైస్తవ సోదర సోదరీమణులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు మాట్లాడుతూ డాక్టర్ జానకిరామ్ ని ఆ ఏసు క్రీస్తు దేవుడు చల్లగా చూడాలని, వారి కుటుంబాన్ని, వృత్తిని, వ్యాపారాన్ని వృద్ధి చెంది సమాజంలో ఒక గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకునేలా దీవించు తండ్రి అని ఏసు ప్రభువు కీర్తించి దేవుని వ్యాఖ్యం చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పోతరాజుపల్లి లోని పిలదెల్ఫియ ప్రార్థన మందిరంలో గురువారం నిర్వహించిన 40 రోజుల ఉపవాస దీక్షలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ జాయ్ చేరి యాన్ హాజరై ప్రత్యేక దీవెనలు ఇచ్చి ఆశీర్వాద సందేశం ఇచ్చారు. అనంతరం డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ దైవారాధనలో ప్రభువు బిడ్డలు 40 రోజుల పాటు ఏసు క్రీస్తు ను స్తుతిస్తూ కర్ణ కఠోరంగా ఉపవాస దీక్షలు చేసి దేవునితో సహవాసం చేసి దివించబడ్డారని పేర్కొన్నారు. ఏసు ప్రభువును కీర్తించి దేవుని ఆజ్ఞ ప్రకారం నిత్య నూతన ఉత్తేజం కోసం సపర్యలు చేస్తూ అలరించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్య రాజ్, కడిమే మోజెస్, దైవజనులు పాస్టర్ ఎస్ బెన్నీ. శ్రీలత, కే మోజెస్ సార్, పోలమూరి మోజెస్, కే ఎన్ సామ్యూల్ రాజు, లూకా, సామ్యూల్, ఇమ్మానియేల్, సామ్యూల్, లాజరు, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్య రాజ్, కౌన్సిలర్ దుర్గారెడ్డి, ఎలీషా రావు, నాగరాజ్, శంకర్, పిలదేల్పియా ప్రార్థన మందిరం ఫాస్టర్ బెన్నీ, శ్రీలత లతో పాటు బ్రదర్ కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్, ప్రవీణ్, ఏసుదాస్, విజయ్ కుమార్, సుబ్బారావు, నరేష్, హొసన్నా, ప్రదీప్, అనంతరావు, సాయి, శేఖర్, వినయ్, రమేష్, దేవిడ్, మహేష్, శ్రీశైలం, సిస్టర్స్ సుశీలమ్మ, ఇందిరమ్మ, పుణ్యవతి, మహేశ్వరి, లక్ష్మి, సమాధానం, మరియమ్మ, సుసన్న, రజిత, లక్ష్మి, కృప జ్యోతి, విజయ, శోభ, ఎలమంద తదితరులు పాల్గొనీ డాక్టరేట్ పట్టా పొందిన లయన్ డాక్టర్ జానకిరామ్ ని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా అనేక పెద్దలు, అనేక దైవజనులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రధాన కార్యాలయంలోకిట్ ఆర్టికల్ పంపిణి

**క్షేత్ర స్థాయిలో పని చేసే పోలీసుల సిబ్బంది సంక్షేమానికి**
**అత్యంత ప్రాధాన్యత**
**ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా సిబ్బందికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోకిట్ ఆర్టికల్ పంపిణి చేయడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. పోలీసులు చలి వానా ఎండా కాలాల్లో విధులు నిర్వహించే పరిస్థితులు ఉంటాయన్నారు. పోలీసులకు ఏ ఆటంకాలు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా తమ పై ఉంటుందని, అందుకు శీతాకాలంను దృష్టిలో ఉంచుకొని 'వులెన్ జాకెట్' వులెన్ బ్లాంకెట్స్ ముస్కిటోనెట్, టి షర్ట్స్ లను సిబ్బందికి పంపిణీ చేశామని జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. క్షేత్ర స్థాయిలో పని చేసే పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత నిస్తామని, ప్రతి ఉద్యోగి వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్ , సాయుధ ధల డిఎస్పీ. శ్రీ. రంగ నాయక్ , ఆర్.ఐ శ్రీ.శైలేందర్ , ఎఆర్ ఎస్.శ్రీ. నరేష్ , స్టోర్ ఇంచార్జ్ తుడుం రాములు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**మేడ్చల్(ప్రశ్నన్యూస్ )** ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు మేడ్చల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ అర్చన కాలనీలో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానమును భారతదేశంలో విలీనం చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బుచ్చి రాములు, బిజెపి నాయకులు మధుసూదన్ రెడ్డి, హరిబాబు రెడ్డి, కాలనీవాసులు %ఎ% కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, హనుమాన్లు, మన్మధరావు, గంగయ్య, అశోక్, కమలాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నెల రోజులపాటు భజన కార్యక్రమం

## శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర ఆలయంలో కార్తీక మాస భజన కార్యక్రమం



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలోని రావుల చెరువు కట్ట వీధిలో గల శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస భజన కార్యక్రమం ఈనెల 2 నుండి ప్రారంభం కానుంది. ఈ నెల 2వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు కార్తీక మాసంలో నెలరోజుల పాటు భక్తులు ఈ భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ భజన కార్యక్రమంలో మంథని పట్టణానికి చెందిన అన్ని వాడలకు చెందిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. నెలరోజుల పాటు సాయంత్రం 7 గంటల నుండి 9 గంటల వరకు జరిగే భజన కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని భక్తులు కోరారు. మంథనిలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ ఆలయంలో గత మూడు సంవత్సరాల నుండి శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి ఆలయంలో భక్తులు నిత్యాభిషేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

## - మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని ( ప్రశ్న న్యూస్)** భారతదేశానికి మొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువ లేనివని మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పూల మాల వేసి నివాళులర్పించారు. సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశంలో అనేక సంస్కరణలు అమలు చేశారన్నారు. ఇందులో భాగంగా బ్యాంకుల జాతీయాకరణ, ఆర్థిక సంస్కరణలు, భారతదేశ అణు కార్యక్రమం, హరిత విప్లవం,పేదరిక నిర్మూలన కార్యక్రమాలు లాంటి సంస్కరణలు తీసుకువచ్చారన్నారు.భారత రాజకీయాల్లో ఒక ముఖ్యమైన వ్యక్తిగా ఇందిరా గాంధీ నిలిచారని అన్నారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గాంధీ కుటుంభం చూపిన మార్గంలో పయనిస్తూ వారి ఆశయాలను నెరవేర్చుతున్నారని అన్నారు. రాబోయే కాలంలో మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి జరిగి రూపు రేఖలు మారనున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ-సురేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, మంథని సత్యనారాయణ, అజీమ్ ఖాన్, దొరగొర్ల శ్రీనివాస్, గోటికార్ కిషన్, మంథని సురేష్, అయిలి శ్రీనివాస్, నాగుల రాజయ్య,ఎరుకల మధు, పర్శవేన మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# కమీషనరేట్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "జాతీయ ఐక్యత దినోత్సవం" వేడుకలు.





**మంథని ( ప్రశ్న న్యూస్)** రామగుండము పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామగుండము పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు సర్ధార్ వల్లబాయి పటేల్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో .సిపి గారు దేశంలో ఐక్యమత్యాన్ని, దేశ సమగ్రత కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ... భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన జయంతి రోజైన అక్టోబరు 31వ తేదీన "జాతీయ ఐక్యత దినోత్సవం"గా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ ప్రజలను ఐకృతా భావన వినిపించిన సర్దార్ పటేల్ ఆదర్శనీయుడని, స్వేచ్ఛా, స్వాతంత్రం ఫలాలను మనమందరం పొందుతున్నట్లు సిపి గారు తెలిపారు. ఆయన భారత హెూం శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే భారతదేశంలోని 565 సంస్థానాలను భారత ప్రభుత్వంలో ఆయన విలీనం చేయడం జరిగిందనీ, వారి ఆశయాలకు తగ్గట్లుగా దేశ ప్రజలు కుల మతాలకు అతీతంగా ఉంటూ దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, తోటి వారితో స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలిగితే శాంతిభద్రతల సమస్యలు తలెత్తవని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ , ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఎ ఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ రావు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పి సి ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్,శ్రీధర్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్, ఆర్ఐ మల్లేశం, సంపత్, ఎస్ఐ లు, సిబ్బంది, హెూం గార్డ్స్ పాల్గొన్నారు.

# పూడూర్ లో ఘనంగా సదర్ వేడుకలు





**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )** మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పూడూర్ గ్రామంలో సదర్ వేడుకలు ఘనంగా జరిగాయి. దీపావళి సందర్భంగా యాదవులు గ్రామంలో సదర్ వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. యాదవులు తమ పాడిపశువులకు, దున్నపోతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం, గ్రామ మాజీ సర్పంచ్ బాబు యాదవ్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో భాగంగా యాదవులు దున్నపోతులను అందంగా ముస్తాబు చేసి గ్రామంలోని మల్లన్న ఆలయంలో పూజల అనంతరం వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకల్లో మేడ్చల్ జిల్లా గ్రంథాలయాల సంస్థ మరియు మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, పెద్దగొల్ల ఎల్లంబాయి యాదవులను, దున్నపోతులను సత్కరించారు. అనంతరం నిర్వహించిన దున్నపోతుల విన్యాసాలు అందరికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ స్వామియాదవ్, నాయకులు మధుకర్ యాదవ్, శంకర్, సీనియర్ జర్నలిస్ట్ లక్ష్మణ్ యాదవ్, రేగు నాగేశ్, దుండిగల్ల మహేందర్, మాజీ వార్డు సభ్యులు శశికుమార్ యాదవ్, శ్రీకాంత్, యాదవులు గోపాల్ యాదవ్, మల్లేశ్రయాదవ్, శ్రీశైలం యాదవ్, క్రిష్ణయాదవ్లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.




# తెలంగాణలో కేటీఆర్ పాదయాత్ర

## - కార్యకర్తల ఆకాంక్షల మేరకు కీలక నిర్ణయం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అభ్యర్థన మేరకు సమీప భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర నిర్వహిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రకటించారు. దీపావళి రోజున సోషల్ మీడియోలో నెటిజన్లతో ఇంట్రాక్ట్ అయ్యారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. ఈ టైంలోనే పాదయాత్ర ప్రస్తావన వచ్చినప్పుడు తాను చేయబోతున్నట్టు వెల్లడించారు. దాదారు గంటన్నర పాటు సాగిందీ లైవ్ డిస్కషన్. రాష్ట్ర రాజకీయాల నుంచి దేశ రాజకీయాలు, సినిమాలు ఇలా చాలా అంశాలపై అభిప్రాయాలను ప్రజలతో పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణ రాష్ట్రానికి శాపంలా మారిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశం లేకనే అబద్ధాల మీద, అసత్యాల మీద టైం వేస్ట్ చేస్తూ మోసం చేస్తున్నారన్నారు. పది నెలల కాలంలో కాంగ్రెస్ చేసిన ఒక్క మంచి అయినా గుర్తు రావడం లేదన్నారు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ నుంచి ఇంతకంటే గొప్ప పాలన ఆశించలేమన్నారు. వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులు ప్రారంభించింది అన్నారు కేటీఆర్. సన్నవడ్లకు బోనస్ ఇస్తామన్న హామీ బోగస్‌గా మారిందని, ఓట్లు వేసిన రైతులు కనీస ధర లేక రైతుబంధు రాక నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు.

### - కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం పతనం

4 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారం పోవడం ఖాయమని కానీ చేసిన నష్టం నుంచి తెరుకోవడం అతిపెద్ద సవాలుగా కేటీఆర్ అభివర్ణించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందన్నారు. అన్ని రంగాల్లో వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులున వ్యవసాయ, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగితక పెరిగిందని కంపెనీలు తరలిపోతున్నాని, దీనిపై ప్రభుత్వానికి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు.

### - ప్రజల పక్షాన కోట్లాడడమే

ప్రధాన ప్రతిపక్ష బాధ్యతలు నిర్వహించడంపైన దృష్టి సారించామని తెలిపిన కేటీఆర్. హామీల అమలుతోపాటు తీసుకున్న నిర్ణయాల్లో పారదర్శకతపై కొట్లాడుతామన్నారు. కాంగ్రెస్ ని మార్చే అవకాశం ఉందా అని అడిగితే నాలుగు సంవత్సరాలు వేచి ఉండాల్సిందే అన్నారు. ఐదు సంవత్సరాల కోసం అవకాశం ఇచ్చారు కాబట్టి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి బిజెపికి వెళ్తారా అని అడిగితే రాజకీయాల్లో ఏదైనా సాధ్యమన్నారు. కాంగ్రెస్ చరిత్ర చూస్తే పరిణామైనా జరగవచ్చు అన్నారు. చెరువుల సంరక్షణపై ప్రభుత్వం గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే అన్నారు కేటీఆర్. మూసి బ్యూటిఫికేషన్‌కి వ్యతిరేకం కాదన్నారు. కానీ మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ద అవినీతి స్కాం అవుతుందన్నారు. హైడ్రా కొందరినే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా ముట్టుకోలేదన్నారు. పేదలు మధ్యతరగతి ప్రజలనే దోచుకున్నదన్నారు.

### - సోషల్ మీడియా వారియర్లపై ప్రశంసలు

ఎన్నికల్లో ఓటమి తర్వాత సామాజిక మాధ్యమాల్లో పార్టీ మద్దతుదారులు యాక్టివ్ అయ్యారన్నారు. ఏం ఆశించకుండానే అద్భుతంగా పని చేస్తున్నారని, ఇంత బలమైన బృందాన్ని కలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. త్వరలోనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా, కాంగ్రెస్‌కు మద్దతుగా వ్యవహరిస్తున్న ప్రధాన మీడియాకి ప్రత్యామ్నాయం సోషల్ మీడియా మాత్రమే అన్నారు.

### - పోలీసు వేధింపులపైన హెచ్చరిక

విధులు మరిచి, చట్ట విరుద్ధంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపైన రెచ్చిపోతున్న పోలీస్ అధికారులను గుర్తుపెట్టుకుంటామన్నారు కేటీఆర్. అధికారంలోకి వచ్చిన తర్వాత చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వాధినేతలను ప్రసన్నం చేసుకునే పనుల్లో కొందరు పోలీసు అధికారులు బిజీగా ఉండడంతో శాంతి భద్రతలు క్షీణించాయని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హెూంమంత్రి అవసరం ఉందన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించమని తెలిపారు. మతపరమైన హింస వాంఛనీయం కాదన్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో 144 సెక్షన్ విధించడం షాక్‌కు గురి చేసింది అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ బిజెపి కలిసి పని చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు. అనేక అంశాల్లో కుమ్మక్కై పని చేస్తున్న విషయం ప్రజలందరికీ అర్థమవుతుందని అభిప్రాయపడ్డారు. ఇచ్చిన హామీలను తప్పుతున్న కాంగ్రెస్ లాంటి పార్టీలపైన చర్యలు తీసుకునేందుకు బలమైన ఎన్నికల సంస్కరణలు అవసరమన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లోను జాతీయ పార్టీలను నమ్మొద్దని స్థానిక పార్టీలకు ఓటు వేయాలన్నారు. తమిళనాడు విజయ్ దళపతికి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయపరమైన అంశాల పట్ల విభేదాలే తప్ప తెలుగుదేశం, వైఎస్ఆర్పీపీ అగ్ర నాయకులందరితో మంచి అనుబంధం ఉన్నదన్నారు. ప్రజలే సాధారణ వ్యక్తులను నేతలుగా తయారు చేస్తారని నమ్మకం అన్నారు కేటీఆర్. బిఆర్ఎస్ పార్టీ బలంగా తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండే అవకాశం వలన నిబద్ధత కలిగిన, బలమైన నూతన నాయకత్వాన్ని తయారు చేసుకునే అవకాశం వచ్చిందన్నారు. నిజం కన్నా పర్సెప్షన్, పీపుల్ మేనేజ్మెంట్ చాలా ముఖ్యమని ఓటమి నేర్పిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలు ప్రజల్లో అవాస్తవికమైన ఆశల్ని రేకెత్తించాయని, రెండుసార్లు వరుసగా గెలవడంతో యాంటీ ఇన్ కంబెన్సీ కూడా కొంత ప్రభావం చూపిందన్నారు.

### - 10 స్థానాలకు ఉపఎన్నికలు

ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో బిజెపి మరొక జుమ్లా చేస్తోందన్నారు కేటీఆర్. తీసుకొచ్చే చట్టం ఎలాంటిదో చూడాల్సిన అవసరం ఉందన్నారు. వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం ఇది అసాధ్యం అని తెలిపారు.

గ్రూప్ వన్ అభ్యర్థులకు పూర్తి మద్దతు ఉంటుందన్న కేటీఆర్ పార్టీ తరపున వారికి అండగా ఉంటామన్నారు. యువతకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకువస్తామన్నారు.

# కేదారీశ్వర నోము మనోబలానికి సంకల్పం



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) దీపావళికి ప్రత్యేకంగా నోములు నోచుకుని లక్ష్మీదేవిని ప్రార్థించడం సంప్రదాయంగా వస్తుంది. అలాగే అమావాస్య రోజున కేదారేశ్వర నోములను జరుపుకోవడంతో విశేషమైన ఫలితం ఉంటుందని పురాణాలు తెలుపు చున్నాయి. దీపావళి నుండి కార్తీక మాసమంతా నోములు జరుపుకుంటారు. కేదారీశ్వర నోములు జరుపుకోవడంతో సుఖసంతోషాలతో పాటు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.

# జన్వాడ ఫాంహౌస్ కేసు

## - ముగిసిన రాజ్ పాకాల విచారణ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జన్వాడ ఫాంహౌస్ కేసులో కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలను ఎక్సైజ్ పోలీసులు మూడు గంటల పాటు ప్రశ్నించారు. ఆయనపై విచారణ ముగిసింది. శుక్రవారం రాజ్ పాకాల రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ సమక్షంలో విచారించారు. అక్రమ మద్యం వినియోగం కేసులో ఏ2గా ఉన్న రాజ్ పాకాలను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రశ్నించారు. ఇదే కేసులో ఏ3గా ఉన్న నాగేశ్వర్ రెడ్డిని సాయంత్రం 5 గంటల నుంచి ప్రశ్నించారు. విచారణ సందర్భంగా ఇద్దరినీ పోలీసులు పలు ప్రశ్నలు అడిగారు. మద్యం ఎక్కడ కొనుగోలు చేశారు? ఫాంహౌస్ కు ఎలా తీసుకువచ్చారు? ఎక్కడెక్కడికి మద్యం సరఫరా చేశారు? అనే అంశాలపై ప్రశ్నించారు. విచారణ అనంతరం ఎక్సైజ్ పీఎస్ నుంచి వెలుపలికి వచ్చిన రాజ్ పాకాల మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు.

# పాదయాత్ర వేస్ట్! అమెరికా వెళ్లి బాత్రూంలు కడుక్కో

## - కేటీఆర్‌పై రఘునందన్ రావు ఘాటు వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ఘాటుగా స్పందిస్తున్నారు. ముందుగా కేంద్ర మంత్రి బండి సంజయ్ అయితే పాదయాత్ర కాదు కేటీఆర్ మోకాళ్లతో యాత్ర చేసినా ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి కనుక దమ్ముంటే ఆరు గ్యారంటీల అమలుపై మాట్లాడుతూ పాదయాత్ర చేస్తారా అని సవాల్ విసిరారు. మాజీ మంత్రి కేటీఆర్ పై మెదక్ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. 'కేటీఆర్ రాజకీయాలు వదిలేయాలని ఉందన్నాడు. రాజకీయాలు చేయాలని ఎవరూ అడగలేదు. బంద్ చెయ్యి ఎవరు వద్దు అనలేదు. అలాగే అమెరికా వెళ్లి బాత్రూంలు కడుక్కో. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లు కేటీఆర్ కు ప్రజలను కలిసే సమయం దొరకలేదు. ఎన్నికల్లో ఓడిన తరువాత మీ నాన్న కేసీఆర్ 10 నెలలుగా ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లోనే ఉన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు ఏమైనా నష్టం జరిగిందా? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చింది డబ్బుల కోసం, అధికారం కోసం, ఫామ్ హౌస్ కోసం అంతేగానీ ప్రజల కోసం కాదన్నారు. మీకు కాంగ్రెస్ 10 నెలల పాలనే విసుగొస్తే పదేళ్లు రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని ఎలా భరించారంటూ సెటైర్లు వేశారు

కేటీఆర్ పాదయాత్ర కాదు కదా, మోకాళ్ల యాత్ర చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కేటీఆర్ కు తన నాన్న, చెల్లె, బావతో పాటు ఎవరిపై నమ్మకం లేదు. ఫామ్ హౌస్ కేసులో పాలు నీళ్లు తేలాలంటే సీసీ ఫుటేజ్ బయట పెట్టాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆడవాళ్లు తాగుతారని కోరుట్ల ఎమ్మెల్యే అంటున్నాడు తెలంగాణలో ఎక్కడైనా ఆడవాళ్లు తాగుతారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కీలక నేత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దీపావళికి బాంబులు పేల్చుతామన్న వ్యాఖ్యలపై సైతం సెటైర్లు వేశారు. ఈ దీపావళికి మార్కెట్లలో కొన్న బాంబులు, బజార్లలో మాత్రం పేలాయి కానీ పొంగులేటి చెప్పిన బాంబులు పేలలేదన్నారు.



# అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగాములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితులు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థితులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

# కులం పేరు తప్పుగా నమోదు చేయిస్తే క్రిమినల్ చర్యలు

## - తస్మాత్ జాగ్రత్త

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. నవంబర్ 6 నుంచి ప్రారంభం కానున్న ఈ కుల గణన సర్వేపై బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న నిరంజన్ సర్వేకు సంబంధించిన విషయాలు వివరించారు. కుటుంబ సర్వే సమయంలో వివరాలు సేకరించేందుకు వచ్చినప్పుడు.. కులం పేరు తప్పుగా నమోదు చేయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని నిరంజన్ హెచ్చరించారు. కుల గణన అనేది బృహత్తర కార్యక్రమమన్న నిరంజన్.. ప్రజలంతా ఈ సర్వేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనాభాలో బీసీలు 52 శాతం ఉన్నామని ఇప్పటిదాకా చెప్పుకుంటున్నామని గుర్తు చేసిన నిరంజన్ అది నిరూపించుకునేందుకు ఈ సర్వే కీలకమని తెలిపారు. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని వివరించారు. ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా తమ దృష్టికి వచ్చిన విషయాలను ప్రభుత్వానికి నివేదిస్తామని నిరంజన్ తెలిపారు.మరోవైపు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై స్పందించిన నిరంజన్ న్యాయస్థానాల పట్ల గౌరవం ఉందని ధర్మాసనం సూచించినట్లే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. న్యాయ నిపుణుల సలహా మేరకు నవంబర్ 13 వరకు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించనున్నట్లు తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో చాలా రకాల విజ్ఞప్తులు వస్తున్నాయని తెలిపిన నిరంజన్ కొన్ని కులాల పేర్లు ఎప్పుడూ విననివి కూడా తమ దృష్టికి వస్తున్నాయని పేర్కొన్నారు. కులగణన జరుగుతున్న సమయంలో కుల సంఘాలు కీలక పాత్ర పోషించాలని నిరంజన్ సూచించారు. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. 80 వేల నుంచి 90 వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కుల గణన సర్వేను ఎవరూ రాజకీయం చేయొద్దని సామాన్యుల్లో అపోహలు ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని అభిప్రాయపడ్డారు. రిజర్వేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలని నిరంజన్ కోరారు.



అనాథలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయని నిరంజన్ చెప్పుకొచ్చారు.

# తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

## - ఖర్గే వ్యాఖ్యలతో కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు ఎక్కుపెట్టారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రాష్ట్ర బడ్జెట్ ను మించి గ్యారంటీలు ఇవ్వొద్దని అలా చేస్తే దివాళా తీసే పరిస్థితి వస్తుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తెలంగాణ ప్రజలను నయవంచన చేసినందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'గౌరనీయులైన ఖర్గే గారు గాలిమాటల గ్యారెంటీలిస్తే మొదటికే మోసం వస్తుందని ఇప్పుడు అర్థమైందా.? కర్ణాటకలో ఐదు గ్యారంటీలు ప్రకటించినప్పుడు ఆ రాష్ట్ర బడ్జెట్ గుర్తు రాలేదా? బడ్జెట్ చూసుకోకుండా హామీలిస్తే రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం తప్పదని ఇప్పుడు బోధపడిందా.? ఆరు గ్యారంటీలతో వల వేసినప్పుడు తెలంగాణ బడ్జెట్ గురించి తెలియదా? తెలంగాణలో కాంగ్రెస్ ఈ తప్పు చేస్తున్నప్పుడు ఈ విషయాలు ఎందుకు గుర్తుకురాలేదు ' అని కేటీఆర్ ప్రశ్నించారు.'ఏవీ చూసుకోకుండా కేవలం అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ ఆడిన గ్యారెంటీల గారడీతో..తెలంగాణ రాష్ట్రం ఏడాదిలోనే ఆగమైంది తెలంగాణ ప్రజలను నమ్మించి.. నయవంచన చేసినందుకు కాంగ్రెస్ పార్టీ.. నాలుగు కోట్ల ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.. పదేళ్లపాటు ప్రగతిపథంలో



పరుగులు పెడుతున్న తెలంగాణను అడ్డగోలు హామీలతో మభ్యపెట్టినందుకు తప్పు ఒప్పుకోవాలి' అని కేటీఆర్ డిమాండ్ చేశారు. అనాలోచితంగా ఇచ్చే కాంగ్రెస్ గ్యారెంటీలతో భవిష్యత్ తరాలకు కూడా నష్టం జరుగుతుందని ఇప్పటికైనా గుర్తించినందుకు సంతోషం కానీ కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మిన పాపానికి ఏడాదికాలంగా తెలంగాణకు జరిగిన నష్టం పూడ్చలేనిది.! గ్యారెంటీల మాటున కాంగ్రెస్ చేసిన మోసం క్షమించలేనిది.!' అని కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులను నిండా ముంచిందంటూ మండిపడ్డారు కేటీఆర్.

కాంగ్రెస్ దళారి ప్రభుత్వం రైతులను నిండా ముంచింది. వానాకాలం వరికోతలు సాగుతున్నయ్. కానీ నేటి వరకు రైతుబంధు వేయలేదు. రూ.15 వేల రైతు భరోసా ఊసే లేదు. కనీసం హార్వెస్ట్ చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదు. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దైంది' అని ధ్వజమెత్తారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588